నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
ఆదివారం 02 ఫిబ్రవరి 2025 : పేజీలు 8

## వృద్ధుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నాం

ఎమ్మెల్యే పుత్ర కృష్ణ చైతన్య రెడ్డి



వార్త 4లో

## పోలీస్ భద్రత లేకుండా లోకేష్ ప్రజల్లోకి రాగలరా?

### ప్రశ్నించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు
### వైయస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి ఆగ్రహం



**కడప సిటీ, మేజర్‌న్యూస్ :** ఎన్నికల హామీల అమలుకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను పచ్చిగా మోసం చేసిందని వైయస్ ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కడప ప్రెస్ క్లబ్ లో శనివారం మీడియాతో మాట్లాడుతూ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకపోతే కాలర్ పట్టుకుని ప్రశ్నించాలన్న నారా లోకేష్ మంత్రిగా తన పోలీస్ భద్రతను పక్కకు పెట్టి ప్రజల్లోకి రాగలరా అని సవాల్ చేశారు. కూటమి ప్రభుత్వ దగాలపై ప్రజలు లోకేష్ కాలర్ పట్టుకుని ప్రశ్నించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలోని ప్రజలు బడ్జెట్ లో తమ ఆకాంక్షలకు అనుగుణంగా కేటాయింపులు ఉంటాయని ఎంతో ఆశ పెట్టుకున్నారు. ఎన్నికలకు ముందు కూటమి పార్టీలు అధికారంలోకి వస్తే ప్రజలకు ఏఏ అంశాలకు ప్రాధాన్యత ఇస్తామో చెప్పారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల సందర్భంగా తాము ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు బడ్జెట్ లో వారు చేసిన కేటాయింపులే వారి మోసాన్ని బయటపెట్టాయి.

### కడపజిల్లాలో సాగునీటి ప్రాజెక్ట్ లపై నిర్లక్ష్యం

కడప జిల్లాలో సుమారు రూ. రెండు నుంచి మూడు వేల కోట్లతో జీఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్, దానితో లింక్ ఉన్న హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్ కు రూ.అయిదు వేల కోట్లు అవసరం. గత తొమ్మిది నెలల నుంచి ఒక్క పైసా విలువైన పనులు కూడా ఈ రెండు ప్రాజెక్ట్ ల్లో జరగడం లేదు. కడప ఉక్కు...మా హక్కు అని ఆనాడు మేం పోరాటం చేశాం. వైయస్ జగన్ గారి హయాంలో జిందాల్‌ను తీసుకువచ్చి, ఉక్కు కర్మాగారం నిర్మించేందుకు ప్రయత్నిస్తే, ఇప్పుడు దానిని కూడా అడ్డుకున్నారు. ఈ రాష్ట్రంలో కీలకమైన వైద్యవిద్యను ఆనాడు వైయస్ జగన్ గారు ప్రోత్సహిస్తూ 750 కొత్త మెడికల్ సీట్లను సాధిస్తే, చంద్రబాబు ఇప్పుడు వాటిని మిగతా 2పేజీలో




### సజ్జల భూముల వ్యవహారంలో చిక్కుకున్న అధికారులు - ఆక్రమిత భూములు అటవీ శాఖ వే అంటున్న రెవెన్యూ
### ఆ భూముల మావి కావుంటున్న అటవీ శాఖ - జిల్లా అధికారులకు ఉన్నతాధికారుల చివాట్లు
### మరికొంత గడువు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం

**కడప, మేజర్‌న్యూస్:** వైసీపీ ముఖ్యనేత సజ్జల రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులకు చెందిన భూముల వ్యవహారం జిల్లా అధికారుల మెడకు చుట్టుకుంటోంది. వైఎస్సార్ కడప జిల్లా సీకేదిన్నె మండలంలోని సజ్జల భూములపై ఆరోపణలు వచ్చిందే తడవుగా ఎటువంటి విచారణ జరపకుండానే 55 ఎకరాల భూమిని ఆక్రమించారని జిల్లా అధికారులు ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక పంపినట్లు తెలుస్తోంది. ఆ నివేదిక ఆధారంగానే ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. అయితే ఆ భూములు తమకు సంబంధించినవి కావని అటవీ-రెవెన్యూ శాఖ అధికారులు వాదిలాడుకుంటున్నారు. ఆ భూములు ఎవరనే దానిపై స్పష్టత లేదు. అటవీ అధికారులు మాత్రం మొదటినుంచి తమ భూముల ఆక్రమణకు గురి కాలేదని చెబుతూనే ఉన్నారు. అయితే కొంతమంది రెవెన్యూ అధికారులు మాత్రం ఆక్రమిత భూములు అటవీ శాఖకు చెందినదేనని ఆరోపిస్తున్నారు. దీనిపై ఇటీవల నిర్వహించిన సర్వేలోనూ అధికారులు ఒక నిర్ణయానికి రాలేకపోయారు. ఈ వ్యవహారం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. వైఎస్సార్ కడప జిల్లా సీకే దిన్నె మండలంలో సజ్జల రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులకు చెందిన సజ్జల ఎస్టేట్‌లో పదుల సంఖ్యలో అటవీ భూములు ఆక్రమించారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ భూములే కా కుండా ప్రైవేటు, డీకేటీ పట్టా భూములు కూడా కబ్జా చేసినట్లు కొంత మంది రాజకీయ కోణంలో ప్రభుత్వానికి ఫిర్యాదు మిగతా 2పేజీలో

## పేదలకు ఆసరాగా టిడిపి ప్రభుత్వం

### పెన్షన్లు పంపిణీ చేసిన టిడిపి జిల్లా అధ్యక్షులు ఆర్ శ్రీనివాస్ రెడ్డి



**కడప సిటీ, మేజర్‌న్యూస్:** కడప నగరంలోని ప్రకాష్ నగర్ 14వ డివిజన్‌లో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు మరియు జిల్లా అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్లు పంపిణీ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలకు అందిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు, ఇంకా ఎవరైనా పెన్షన్లకు అర్హులైన వారు ఉంటే ప్రభుత్వం ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఒకటో తారీకుని పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తుందని ఆయన అన్నారు. ప్రకాష్ నగర్ లో రోడ్లు డ్రైనేజ్ సమస్య ఉన్నదని త్వరలోనే సమస్యలన్నీ పరిష్కారం చేసేందుకు ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ దివాకర్,ఉదయ్ కుమార్,రంజిత్, జిలాని బాషా , తిరుమలేష్,నాగేశ్వరరావు, హనుమంత్ మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



వార్త 2లో

## పెన్షన్లు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



బద్వేల్, మేజర్‌న్యూస్ : బద్వేల్ మున్సిపాలిటీ మడకల వారి పల్లి సచివాలయ పరిధిలో పెన్షన్ పంపిణీ లో బద్వేల్ మాజీ ఎమ్మెల్యే కె.విజయమ్మ బద్వేల్ మున్సిపాలిటీ కమిషనర్ నరసింహా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షన్ పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ పట్టణ తెలుగుదేశం నాయకులు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## వేంపల్లె కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా బీగాల రామకృష్ణ



**వేంపల్లె మేజర్ న్యూస్ :** వేంపల్లె మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా బీగాల రామకృష్ణను కాంగ్రెస్ పార్టీ నియమించింది. ఈ మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి నుండి మండల కన్వీనర్ గా బీగాల రామకృష్ణ నియామక పత్రాన్ని అందుకున్నారు. వేంపల్లెకు చెందిన రామకృష్ణ గతంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా కూడ పని చేశారు. ఇటివల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కోసం ఎనలేని కృషి చేయడంతో పార్టీ గుర్తించి వేంపల్లె మండల కన్వీనర్ గా నియమించింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను పెంచేందుకు తన వంతుగా పని చేస్తానని చెప్పారు. తనకు ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని చెప్పారు. తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన పిసిసి ఛీఫ్ షర్మిలా రెడ్డికి, పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డికి, జిల్లా అధ్యక్షురాలు విజయ్ జ్యోతి, ధృవకుమార్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు అట్లూరులో ప్రత్యేక కంటి వైద్య శిబిరం

అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలం క్రాస్ రోడ్డు లోని రెడ్డి మెడికల్ స్టోర్ వద్ద నేడు ఎస్బిఐ ఫౌండేషన్ వారి సౌజన్యంతో ప్రత్యేక కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నారని రెడ్డి మెడికల్ స్టోర్ నిర్వాహకులు పల్లెం శ్రీనివాసుల రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని ప్రజలందరూ ఈ ఉచిత ప్రత్యేక కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు కంటి వైద్య నిపుణులు పుష్పగిరి ఆసుపత్రి సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని ప్రతి నెల మొదటి ఆదివారం రెడ్డి మెడికల్ స్టోర్ వద్ద ప్రత్యేక కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రెడ్డి మెడికల్ స్టోర్ నిర్వాహకులు పల్లెం శ్రీనివాసులరెడ్డి తెలిపారు

## పోలీస్ భద్రత లేకుండా లోకేష్ ప్రజల్లోకి రాగలరా?

మాకు అవసరం లేదంటూ లేఖ రాయడం దుర్మార్గం కాదా?

**దోపిడీ బ్యాచ్‌లో చేరిన పవన్ కళ్యాణ్**

పవన్ కళ్యాణ్ కూడా ఈ దోపిడీ బ్యాచ్ లో చేరిపోయారు. ప్రజల్లో ఆయనపై ఉన్న గౌరవం మసకబారుతోంది. మూడేళ్ళపాటు ప్రభుత్వంలో అధికారంను అనుభవించి, ఆ తరువాత ఆయన ప్రభుత్వం నుంచి బయటకు వచ్చి, పోరాడతాడని కొందరు చెబుతున్నారు. ఇటువంటి నాటకాలను ప్రజలు క్షమించరు. నిజంగా పవన్ కళ్యాణ్ కు ప్రజాసమస్యలపై ప్రశ్నించే గుణం ఉంటే వెంటనే తన రాజకీయ ప్రయోజనాలను పక్కకుపెట్టి ప్రజల కోసం పనిచేయాలి. సారీ బడ్జెట్లో ప్రజలను దగా చేయడం చంద్రబాబు నైజం అని ఆయన తెలిపారు. బడ్జెట్లో హామీలను అమలు చేయడంలో చంద్రబాబు ప్రభుత్వం విఫలమైందని తెలిపారు

# ఆ 55 ఎకరాలు.. ఎవరివి?

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. సజ్జల దివాకర్ రెడ్డి, సజ్జల జనార్ధన్ రెడ్డి, సజ్జల సందీప్ రెడ్డి కుటుంబ సభ్యుల పేరుతో 146 ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ జరిగింది. వీటిలో సజ్జల సందీప్ రెడ్డి పేరిట 71.49 ఎకరాలు, సజ్జల జనార్ధన్ రెడ్డి పేరిట 18.85 ఎకరాలు, నర్రెడ్డి బాగిరెడ్డి పేరిట 19.22 ఎకరాలు, వై. సత్య సందీప్ రెడ్డి పేరిట 21.46 ఎకరాలు, సజ్జల విజయకుమారి పేరిట 7.30 ఎకరాలు ఉంది. ఇంకా కుటుంబ సభ్యుల పేరుతో రిజిస్ట్రేషన్ జరిగాయి. ఈ ప్రాంతంలోనే సర్వేనంబర్ 1629లో 11 వేల ఎకరాల అటవీ భూమి ఉంది. ఈ భూమికి సంబంధించిన 55 ఎకరాలు సజ్జల కుటుంబ సభ్యులు కలిపేసుకున్నట్లు ఆరోపణలున్నాయి. ఫిర్యాదులు ఉన్నాయి. గతంలో కడప డీఎఫ్ఓగా పనిచేసిన ఓ అధికారిపై ఒత్తిడి తెచ్చి వైసీపీ ప్రభుత్వ హయాంలో అటవీ భూములను ఆక్రమణ చేసుకున్నట్లు తెలిసింది. ఈ భూములపై రెండు నెలల నుంచి లెక్కతేలక పోవడంతో ఇటీవల రెవెన్యూ అధికారులు సజ్జల ఎస్టేట్ లో 55 ఎకరాల అటవీ భూమి ఉందని కొన్ని సర్వే నంబర్లు వెల్లడించారు. ఈ అంశంపై సజ్జల కుటుంబ సభ్యులు హైకోర్టును ఆశ్రయించగా ప్రభుత్వం కూడా న్యాయస్థానంలో కడప జిల్లా అధికారులు అందజేసిన ప్రాథమిక నివేదికను సమర్పించారు. ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం సమగ్ర విచారణ చేసి సరిహద్దులను గుర్తించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీంతో ప్రభుత్వం ప్రత్యేక విచారణ కమిటీని నియమించింది. ఈ వ్యవహారంపై విచారణ జరపాలని డిప్యూటీ సీఎం పవన్ కడప కలెక్టర్‌ను ఆదేశించారు. ఏ మేరకు అటవీ భూములు అన్యాక్రాంతమయ్యాయి, అవి ఎవరి ఆధీనంలో ఉన్నాయి? వన్య ప్రాణులకు ఏమైనా హాని కలిగిందా?.. అనే వివరాలు సమర్పించాలన్నారు. అటవీ భూముల సంరక్షణకు చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని పవన్ ఆదేశించారు. రెవెన్యూ, అటవీశాఖ అధికారులు ఈ విషయంపై నివేదిక సమర్పించగానే పవన్ కల్యాణ్‌కు కలెక్టర్ వివరాలు అందిస్తారని తెలుస్తోంది.

### మౌనంగా విచారణ అధికారులు?..

సజ్జల కుటుంబ సభ్యుల ఎస్టేట్ లో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇటీవల అధికారుల బృందం రీ-సర్వే చేసింది. సజ్జల కుటుంబ సభ్యులకు సంబంధించిన 146 ఎకరాల పట్టా భూమిలో 55 ఎకరాల అటవి భూమి ఆక్రమించారని అభియోగాలపై ప్రధానంగా అధికారులు సర్వే నిర్వహించారు. కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, సీకేదిన్నె తహశీల్దార్ నాగేశ్వరరావు, బద్వేలు సబ్ డీఎఫ్?ఓ స్వామి వివేకానంద, ల్యాండ్ సర్వేయర్ ఏడీ మురళీకృష్ణ అధికారుల బృందం సర్వే చేసింది. జిల్లా అధికారులు సమర్పించిన ప్రాథమిక నివేదిక ఆధారంగా 55 ఎకరాల అటవి భూమి ఎక్కడెక్కడ ఆక్రమణకు గురైంది?.. అనే దానిపై సరిహద్దులు గుర్తిస్తున్నారు. అటవీ శాఖ - రెవెన్యూ అధికారులు ఫీల్డ్ మ్యాపులు ముందు ఉంచుకుని సర్వే చేపట్టారు. అయితే భూములపై అటవీ- రెవెన్యూ శాఖల మధ్య ఏకాభిప్రాయం కుదరటం లేదు. అక్రమిత భూమి అటవీ శాఖదేనని రెవెన్యూ అధికారులు చెబుతుండగా, తమ భూములు ఎటువంటి ఆక్రమణకు గురి కాలేదని, అటవీ హద్దులన్నీ సక్రమంగానే ఉన్నాయని ఆ శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. దీంతో ఇది వివాదాస్పదంగా మారింది. సజ్జల ఎస్టేట్ లో ఆక్రమిత భూములు ఉన్నాయా?.. ఉంటే ఎన్ని ఎకరాలు?.. ఆ భూములు ఏ శాఖకు చెందినది వంటి వాటిపై స్పష్టత లేకపోవడంతో జిల్లా ఉన్నతాధికారులు సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఈ భూములకు సంబంధించి సర్వే మరి కొద్ది రోజుల కొనసాగుతుందని చెబుతూ విచారణ కమిటీ అధికారులు మాత్రం తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. వాస్తవానికి ఇప్పటికే ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాల్సి ఉంది. సజ్జల వైసీపీ కీలక నేత కావడంతో ప్రభుత్వం కూడా భూముల ఆక్రమణ పై సీరియస్ గా స్పందిస్తోంది. అయితే జిల్లా అధికారుల విచారణ మాత్రం ఆశించిన మేరకు ముందుకు సాగటం లేదు. అధికారులు సమర్పించిన ప్రాథమిక నివేదిక ప్రకారం 55 ఎకరాల ఆక్రమిత భూమిని చూపటంతో పాటు అవి ఏ శాఖ పరిధిలోటివో నిర్ధారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జిల్లా అధికారులు కూడా ఆ దిశగానే ఆచితూచి అడుగేస్తున్నారు. సజ్జల కుటుంబ సభ్యుల భూముల ఆక్రమణ వ్యవహారాన్ని నిగ్గు తేల్చేందుకు అధికారులు మరికొంత గడువు కోరుతున్నారు. ప్రభుత్వం కూడా ఇరుకున పడకుండా మరి కొంత సమయం ఇచ్చి పూర్తి నివేదికను తెప్పించుకునే అవకాశం ఉంది.

## పులివెందుల నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయ పతాకం ఎగరాలి

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.**

**పులివెందుల రురల్, మేజర్‌న్యూస్:** వచ్చే ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయ పతాకం ఎగరాలని పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులకు రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి సూచించారు. కాంగ్రెస్ పార్టీ పులివెందుల పట్టణ శాఖ అధ్యక్షుడుగా టీ.అనిల్ కుమార్ రెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు గా బీగాల రామ కృష్ణ,లింగాల మండల శాఖ అధ్యక్షుడుగా యం.శివశంకర్ రెడ్డి, సింహాద్రిపురం మండల శాఖ అధ్యక్షుడుగా ఆనందకుమార్ రెడ్డి, తొండూరు మండల శాఖ అధ్యక్షుడు గా కే.వినోద్ కుమార్ రెడ్డి,వేముల మండల శాఖ అధ్యక్షుడు గా వెంకటేష్, చక్రాయ పేట మండల శాఖ అధ్యక్షుడు గా యం.రామాంజనేయ రెడ్డి నూతనంగా నియమించబడ్డారు.వీరందరూ పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ సమన్వయ కర్త మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి నేతృత్వం లో శనివారం వేంపల్లి లో మర్యాద పూర్వకంగా తులసి రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గం లో కాంగ్రెస్ విజయ పతాకం ఎగిరేటట్లు కృషి చేయాలని సూచించారు.మొదటి నుండి పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కి కంచుకోట లాంటిదని తులసి రెడ్డి అన్నారు.మొన్నటి ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి గణనీయమైన సంఖ్యలో ఓట్లు వచ్చాయని గుర్తు చేశారు. నియోజక వర్గం లో



కాంగ్రెస్ పాలనలో బ్రహ్మాండమైన అభివృద్ధి జరిగిందన్నారు.ట్రిపుల్ ఐటి, జె.ఎన్.టి.యు,అంతర్జాతీయ పశు పరిశోధనా కేంద్రం,శిల్పా రామం,ఔటర్ రింగ్ రోడ్డు,సిమెంట్ రోడ్లు,పైడిపాలెం జలాశయం తదితర అభివృద్ధి కార్యక్రమాలు అన్నీ కూడా కాంగ్రెస్ పాలన లోనే జరిగాయని తులసి రెడ్డి గుర్తు చేసారు.వైకాపా ప్రభుత్వం అరచేతిలో వైకుంఠం చూపిస్తే,కూటమి ప్రభుత్వం కైలాసం చూపిస్తోందని తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారు.నియోజక వర్గంలో విస్తృతంగా పర్యటించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను,వైకాపా తీరును ఎండగట్టాలని తులసి రెడ్డి సూచించారు.

## పోలీస్ భద్రత లేకుండా లోకేష్ ప్రజల్లోకి రాగలరా?

**కడప, మేజర్‌న్యూస్:** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రణాళికలు రూపొందించి తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రిజర్వాయర్ల ద్వారా సుస్థిరమైన సురక్షిత తాగునీరు అందించేందుకు తలపెట్టిన ప్రాజెక్టుల ప్రణాళికల సన్నద్ధతపై.. సంబంధిత ఆర్డబ్ల్యూఎస్,ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని ప్రాంతాలకు ఎలాంటి కొరత లేకుండా తాగునీటి సదుపాయం, అలాగే గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు నీటి కొరత లేకుండా ముందస్తు ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు.గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని అన్ని ప్రాంతాల్లో సమృద్ధిగా తాగునీరు అందేలా.. పెండింగ్ లో ఉన్న తాగునీటి సరఫరా పనులను పూర్తి చేయాలన్నారు. అందుకు సంబంధించి చేపట్టాల్సిన పనులకు ప్రతిపాదనలను అందజేసి.. త్వరితగతిన పనులను పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని ఐదు ప్రాజెక్టులైన తెలుగు గంగ ఎస్ ఆ ర్ 1, బ్రహ్మ సాగర్,మైలవరం,గండి కోట,చిత్రావతి రిజర్వాయర్ల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో 55 ఎల్ పి సిడి(రోజుకు వినియోగించే తలసరి నీరు ), పట్టణ ప్రాంతాల్లో 135 ఎల్ పి సి డి శాశ్వత ప్రాతిపదికన తాగు నీటిని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అందుకు అనుగుణంగా తాగునీటి అవసరాలకు సరిపడా ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళికలను రూపొందించాలని.. ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ, ప్రాంతాల్లో తాగునీటి అవసరాలతో పాటు రూరల్ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఈ ఏడు కొండలు, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులు,ఆర్ వి కన్సల్టెన్సీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



**బద్వేల్, మేజర్‌న్యూస్:** శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో రామన బోయిన పుల్లయ్య సతీమణి కృష్ణమ్మ కుమారుడు మురళి యాదవ్ వారి శ్రీమతి సునీతల సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్వో, నూతన చలివేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, పట్టణ అధ్యక్షులు వెంగల్ రెడ్డి మిత్తి కాల రమణ, మాజీ మున్సిపల్ చైర్మన్ పార్థసారథి, మున్సిపల్ చైర్మన్ వాకమల్ల నర్సింహారెడ్డితోపాటు పలువురు నాయకుల చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు, ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, పలువురు నాయకులు భక్తులు పాల్గొన్నారు. చలివేంద్రం ప్రారంభోత్సవానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మతో పాటు పలువురు నాయకులకు ఆలయ ప్రధాన అర్చకులు రమేష్ శర్మ వేదమంత్రాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి చలివేంద్రం ప్రారంభోత్సవం చేశారు, అనంతరం మురళి యాదవ్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మతో పాటు పలువురు నాయకులను శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, అనంతరం మురళి సేవలను అభినందించారు.

## నేడు ఉచిత గుండె వ్యాధి వైద్య శిబిరము

### బద్వేల్ పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నానబాల వెంకటేశ్వర్లు

**బద్వేల్ టౌన్, మేజర్‌న్యూస్ :** బద్వేల్‌లో గుండె వ్యాధులకు ఉచిత వైద్య శిబిరమును ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు బద్వేలు పట్టణం లోని జిల్లాపరిషత్ బాలుర హైస్కూల్ నందు బద్వేలు పట్టణ అభివృద్ది సొసైటీ ఆధ్వర్యాన కీర్తిశేషులు పెద్దిరెడ్డి మాధవరెడ్డి జ్ఞపకార్థం వారి కుమారులు చెన్నకృష్ణారెడ్డి,ఆనందమోహన్ రెడ్డి గార్ల ఆర్థిక సహకారంతో నెల్లూరు నగరం లోని కిమ్స్ (బొల్లినేని) సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లో పనిచేస్తున్న ప్రముఖ గుండెవ్యాధి నిపుణులు డి.సాహెబ్‌పీర్ ద్వార ఉచిత పరీక్షలు, ఇ.సిజి,షుగర్ రక్త పరీక్షలు,బిపి చూసి అనవసరమైన వారికి ఉచితముగా మందులు ఇవ్వబడును.కావున అవసరమైన వారు వారి ఆరోగ్య స్థితి పరిచ్చ చేసుకొనవలసినదిగా సొసైటీ అధ్యక్ష,కార్యదర్శులు నానబాల వెంకటేశ్వర్లు, బద్వేలు గురుమూర్తి,ఉపాధ్యక్షులు కె.వి సుబ్బారావు కోరారు.

## వికసిత్ భారత్ అంశంపై మండలస్థాయి వ్యాసరచన పోటీలు



**లింగాల,మేజర్‌న్యూస్:** జాతీయ సైన్స్ డే ని పురస్కరించుకుని, విద్యాశాఖ ఆధ్వర్యంలో లింగాల ఎంఆర్సి కార్యాలయంలో మండలస్థాయిలో "వికసిత్ భారత్ కోసం, ప్రపంచనాయకత్వంకోసం, భారతీయ యువతకు సాధికారత కల్పించడం" అనే అంశంపై మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అనంతరం ఉపాధ్యాయులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన లింగాల జిల్లాపరిషత్ హైస్కూలు ఎనిమిదవ తరగతి విద్యార్థి గౌతమ్, గుణకనపల్లె ప్రాథమిక పాఠశాల నాలుగవ తరగతి విద్యార్థి రెడ్డప్పలను విజేతలు ప్రకటించి జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగింది. మండలస్థాయిలో ప్రతిభకనబరచి, జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు మార్చి మూడవ తేదీ కడప నగరంలోని గాంధీనగర్ మున్సిపల్ హైస్కూల్లో జరిగే జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలలో పాల్గొంటారని పరీక్షల నిర్వాహకులు టీచర్ రామిరెడ్డి తెలిపారు. మండలస్థాయిలో ప్రతిభ కనబరిచి, విజేతలయిన విద్యార్థులకు మండల విద్యాశాఖాధికారులు శ్రీనివాసులరెడ్డి, రామకృ ష్ణయ్య లింగాల హైస్కూలు హెడ్మాస్టర్ ప్రసాద్ తదితరులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణమోహన్, రామిరెడ్డి, రఘునాథరెడ్డి, కృష్ణమూర్తిరెడ్డి, వాసుదేవరెడ్డి, రమణయ్య జగన్మోహన్ రెడ్డి, రాఘవేంద్రమ్మ, ఎమ్మార్సీ కార్యాలయ సిబ్బంది సిఆర్పి గంగరాజు, అకౌంటెంటు మల్లికార్జున్ రెడ్డి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ కవినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన నీటి సమస్యలు పరిష్కరించండి

### తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ఏర్పడిన నీటి సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ రామునికి తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మా రెడ్డి.జోగి రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శనివారం నక్కల పల్లె స్టోరేజ్ లో పైప్ లైన్ లీకేజ్ వలన పులివెందులలో ఏర్పడిన నీటి సమస్య పై మున్సిపల్ కమిషనర్‌తో కలిసి నక్కల పల్లె స్టోరేజ్ నందు పైప్ లైన్ లీకేజ్ ను పరిశీలించి తొందరగా లీకేజ్ యొక్క సమస్యను పరిష్కరించవలసిందిగా కమిషనర్ తో చర్చించిన తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మా రెడ్డి.జోగి రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్. మహబూబ్ బాషా, రాష్ట్ర టిఎన్‌టియుసి అధికార ప్రతినిధి నల్లగారి భాస్కర్ రెడ్డి ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ పైప్ లైన్ సమస్యను సురవేగంగా పూర్తి చేస్తామని కమిషనర్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిష్పత్తి సమానత్వం చేయడం మనందరి బాధ్యత

### సీడీపీఓ శ్రీలత




**పులివెందుల, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పులివెందుల పట్టణంలోని ఐసీడీస్ సీడీపీఓ శ్రీలత ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజు బైక్ ర్యాలీ ద్వారా బేటి బచావో బేటి పడావో అమ్మాయిలను రక్షించండి అమ్మాయిలను చదివించండి అనే నినాదంతో స్థానిక పూల అంగళ్లు సర్కిల్ నుండి పాత బస్టాండు వరకు బైక్ ర్యాలీ నిర్వహించడమైనది. ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశము భ్రూణ హత్యలు నిర్మూలిస్తూ, అమ్మాయిల జననాన్ని స్వాగతిస్తూ, సమానత్వ లింగనిష్పత్తిని పెంచడం, తద్వారా దేశ ఆర్థిక అభివృద్ధి సాధించడం జరుగుతుంది అని సీడీపీఓ శ్రీలత పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ రామాంజనేయులు, ఐసీడీస్ సూపర్ వైజర్ లు నాగేశ్వరి, సరిత, మెప్మా ఆర్ పి లు,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు..

## మహిళా చట్టాలపై అవగాహన ఉండాలి

### ఎస్ఐ వెంకటరమణ



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** పోలీసు స్టేషన్లో కేసుల నమోదు ఫిర్యాదులు అందించడం విధులు మహిళా చట్టాలపై విద్యార్థినిలకు రాజుపాళెం ఎస్ఐకె. వెంకటరమణ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అవగాహన కల్పించారు శనివారం రాజుపాళెం పోలీస్ స్టేషన్లో రాబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్పీ హైస్కూల్ విద్యార్థిని లతో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు మహిళల కోసం ఎన్నో చట్టాలను రూపొందించారని వాటి పట్ల విద్యార్థినీలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ వివరించారు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం వేధింపులు దాడులు జరుగుతే ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై తెలిపారు ఏదైనా ఫిర్యాదు చేయాల్సి వస్తే ఎలా చేయాలి కేసుల నమోదు పోలీసుల విధులను తెలియజేశారు ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూలువిద్యార్థినిలతోపాటు మహిళా పోలీసులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## దిన్నే పాటి గంగమ్మ తల్లికి వైకాపా నాయకులు ప్రత్యేక పూజలు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల టు కదిరి రోడ్డు వెంకటాపురం కాలనీ దగ్గర కొలువై ఉన్నటువంటి దిన్నెపాటి గంగమ్మ తల్లి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాలకు ఆలయ నిర్వహకులు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పులివెందుల మున్సిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పులివెందుల పట్టణ కన్వీనర్ హాలుగంగాధర్ రెడ్డి 14వ వార్డు కౌన్సిలర్ విజయ నాయుడు వేల్ల మరిపల్లె రమేష్ నాయుడు కోళ్ల వెంకటసుబ్బయ్య దాసరి చంద్రమౌళి వెంకటాపురం గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆలయ నిర్వాహకులు మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డికి మరియు వైకాపా నాయకులను సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్న ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వ నివారణకు కృషి




**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్. మైదుకూరు లోని 26 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు ఆప్తాలమాలజిస్ట్ డాక్టర్ జి.చంద్రమౌళి పంపిణీ చేశారు. విద్యార్థుకు కంటి అద్దాల వాడకం గురించి, కంటి అద్దాలు రాకుండా కళ్ళు ఆరోగ్యంగా ఉంచుకోవడానికి మంచి పౌష్టికాహారం తినాలన్నారు. సెల్ ఫోన్, టీవీ వాడకం తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో గోశెట్టి రామమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## తిప్పలూరులో స్వామిత్వ కార్యక్రమం



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మండల పరిదిలోని తిప్పలూరు గ్రామాన్ని పంచాయతీ జిల్లా అధికారి రాజ్యలక్ష్మి రాజ్యలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. శనివారం తిప్పలూరు గ్రామంలో స్వామిత్వ కార్యక్ర మం అమలులో భాగంగా మండల పరిషత్ అధికారులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపిఓ రాజ్యలక్ష్మి గ్రామాన్ని తనిఖీ చేసి కార్యక్రమం స్వామి కార్యక్రమం అమలుపై అధికారులకు తగు సూచనలు సలహాలు అందించారు. గ్రామ ప్రజలు అపోహాలు వీడి ఈ స్వామిత్వ కార్యక్ర మంలో భాగస్వాములు అయ్యి విజయవంతం చేయాలని ఆమె కోరారు. అనంతరం మండల, గ్రామ పంచాయతీ అధికారులకు తగు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి రహంతులయ్య, పంచాయతీ కార్యదర్శి శివ శంకర్ రెడ్డి, విలేజ్ సర్వేర్ నరసింహ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రౌన్ గ్రంథాలయాన్ని సందర్శించిన సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ



**కడప, ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** విలువైన గ్రంథాలకు నెలవైన సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రాన్ని మరోసారి సందర్శించడం ముదావహమని సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఆయన శనివారం సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం ఉద్యోగులంతా కలసి ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జానమద్ది హనుమచ్ఛాస్త్రి కృషితో రూపొందిన సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం ప్రభుత్వ సహకారంతో యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో, ఔత్సాహికుల నిరంతర శ్రమతో కొనసాగుతుండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. త్వరలో ఇక్కడ ఇంకో భవన నిర్మాణం జరుగనున్నదని తెలిసి సంతోషంగా ఉందన్నారు. గ్రంథాలయంలోని 'ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య సమరయోధులు' అనే పుస్తకంలో ఉన్న వ్యక్తుల గురించి జిల్లాలవారీగా పుస్తకాలు అచ్చువేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా. భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, డా. చింతకుంట శివారెడ్డి, గ్రంథాలయ సహాయకులు జి.హరిభూషణ రావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్. వెంకటరమణ, ఎం.మౌనిక, సిబ్బంది సి.నీలకంఠేశ్వర్, హరికృష్ణ, రాణి, అరుణ, సుమతి పాల్గొన్నారు.

## విద్యాశాఖ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ డే



**లింగాల మేజర్ న్యూస్:** లింగాల జిల్లాపరిషత్ హైస్కూలు ఎనిమిదవ తరగతి విద్యార్థి గౌతమ్, గుణకనపల్లె ప్రాథమిక పాఠశాల నాలుగవ తరగతి విద్యార్థి రెడ్డప్పలను విజేతలు ప్రకటించి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికచేయడం జరిగింది. మండలస్థాయిలో ప్రతిభకనబరచి, జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు మార్చి మూడవ తేదీ కడప నగరంలోని గాంధీనగర్ మున్సిపల్ హైస్కూల్లో జరిగే జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలలో పాల్గొంటారని పరీక్షలనిర్వాహకులు టీచర్ రామిరెడ్డి తెలిపారు. మండలస్థాయిలో ప్రతిభ కనబరిచి, విజేతలయిన విద్యార్థులకు మండల విద్యాశాఖాధికారులు శ్రీనివా సులరెడ్డి, రామకృష్ణయ్య లింగాల హైస్కూలు హెడ్మాస్టర్ ప్రసాద్ తదితరులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణమోహన్, రామిరెడ్డి, రఘునాథరెడ్డి, కృష్ణమూర్తిరెడ్డి, వాసుదేవరెడ్డి, రమణయ్య జగన్మోహన్ రెడ్డి, రాఘవేంద్రమ్మ, ఎమ్మార్సీ కార్యాలయ సిబ్బంది సిఆర్పి గంగరాజు, అకౌంటెంటు మల్లికార్జున్ రెడ్డి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ కవినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నాం

**కమలాపురం, మేజర్‌న్యూస్:** ప్రతినెల 1వ తేదీనే ఇంటింటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేయడం ద్వారా వృద్ధుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని ఎమ్మెల్యే పుత్ర కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు .శనివారం నగర పంచాయతీ 3వ కౌన్సిలర్ పరిధిలోని జండా చెట్టు వద్ద వృద్ధులకు పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పింఛన్లు పెంచి ప్రతి నెల ఒకటో తేదీ కే ఇంటి వద్దకు వచ్చి అందిస్తున్నారన్నారు ప్రతినెల సక్రమంగా పెన్షన్ వస్తుందా అంటూ వృద్ధులను అడిగారు, పెన్షన్ చేతికి అందుకుంటున్న సందర్భంలో వృద్ధుల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తున్నామని ఇలానే ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలన్నారు, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలబెడుతూ పెన్షన్ మూడు వేల నుంచి 4 వేలకు పెంచి అందిస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని తెలిపారు. వృద్ధాప్యంలో మరొకరిపై ఆధారపడకుండా సంతోషంగా జీవించాలన్నదే చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం యొక్క ధ్యేయం అన్నారు, ఒకటవ తేదీన. సెలవు దినం అయితే ముందు రోజే పంపిణీ చేస్తుందని ఆయన తెలిపారు. ఈనెల పెన్షన్ల పంపిణీ 10 గంటల లోపే 100% పూర్తిచేశారని తెలిపారు. పెన్షన్ల పంపిణీ తో పాటు వృద్ధుల మోహంలో సంతోషం చూడటానికే వచ్చానాని చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతి, ముస్లిం మైనార్టీ నాయకుడు ఖాదర్ భాష , టిడిపి మండల అధ్యక్షులు,రాఘవరెడ్డి దివాకర్ రెడ్డి, కంకర సుబ్బారెడ్డి, ఎల్లారెడ్డి, నాగేంద్ర, పల్లె రామ సుబ్బారెడ్డి, మస్తానయ్య, మహేష్, పాల్గొన్నారు.

# దిగువపల్లి హత్య కేసులో ముద్దాయి ప్రతాప్ రెడ్డి అరెస్ట్

### పులివెందుల రూరల్ సీఐ ఎన్‌వి రవణ

**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని దిగువపల్లి గ్రామంలో 24/2 25వ తేదీన జరిగిన హత్య కేసుకు సంబంధించి కొప్పూరు యోగానంద రెడ్డి పిర్యాదు మేరకు ముద్దాయి కేతిరెడ్డి ప్రతాపరెడ్డిని శనివారం పులివెందుల రూరల్ సిఐ ఎన్.వి.రమణ అరెస్టు చేశామన్నారు. ముద్దాయి కేతిరెడ్డి ప్రతాపరెడ్డి హత్య చేసిన కారణాలేమనగా మురారి చింతల గ్రామ పంచాయతీలోని దిగవపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 132 పి వన్ - ఎ లో ముద్దాయి అయినా కేతిరెడ్డి ప్రతాపరెడ్డి, అతని అన్న కేతిరెడ్డి నాగేశ్వరరెడ్డికి ఒక్కొక్కరికి 4 ఎకరాల 50 సెంట్లు వ్యవసాయ భూమి ఉన్నది ముద్దాయి అన్నకు అప్పులు ఎక్కువగా ఉండి పది సంవత్సరాల క్రితం అంతకుడు అన్న నాగేశ్వర్ రెడ్డి భూమిని హత్యకు గురైన పప్పూరు గంగిరెడ్డి కుమారుడు దామోదర్ రెడ్డకి అమ్మడం జరిగింది.అనంతరం ముద్దాయికి, హత్య అయిన గంగిరెడ్డికి వారి కుమారుడు దామోదర్ రెడ్డికి ఎన్నోసార్లు గొడవలు జరిగినట్టు తెలిపారు. ఇలా గొడవలు కొనసాగుతూ ఉండగా 24/2/2025 ఉదయం 9 గంటల సమయంలో వారి వద్ద ఉన్న తోటల మధ్య దారి కోసం గొడవలు పడుతూ తోసుకొని పగతో ముద్దాయి పప్పూరు గంగిరెడ్డిని తోశాడు గంగిరెడ్డి కింద పడిపోగా లేచి తన వద్ద ఉన్న కొడవలితో విసిరి వేశాడు ఆ కొడవలి ముద్దాయి ప్రతాపరెడ్డికి కాలికి గాయం తగిలింది ముద్దాయి ఒక్కడే ప్రతాపరెడ్డి తన వద్ద ఉన్న మచ్చుకొడవలతో గంగిరెడ్డిని నరికే సమయంలో చేయి అడ్డ బెట్టగా రెండు చేయిలు నరికారు అనంతరం గంగిరెడ్డి కింద పడగ మెడ మీద మచ్చ కత్తితో నరికి చంపినాడు తర్వాత ముద్దాయి తన మోటార్ వెహికల్ పై మచ్చ కొడవలితో పారిపోయి హత్యకు ఉపయోగించిన మచ్చు కత్తిని వేసుకున్న గుడ్డలను తోట నుండి దక్షిణం వైపుగా ఉన్న దిగువపల్లి గ్రామానికి పోవు దారిలో గుమ్మన పుష్ప నాథ రెడ్డి యొక్క బీడు భూమిలో పారువేసి అక్కడ నుండి పారిపోయానని అన్నాడు పోలీసులు వస్తారని భయం చేత దిక్కుతోచని పరిస్థితిలో నడుచుకుంటూ కొండ ఎక్కి ముదిగుబ్బకు చేరి బస్సు ఎక్కి పులివెందులకు రాగా పులివెందుల నుండి పొలతల కొండకు పోయి అక్కడ దేవుని దర్శించుకుని గుండు కొట్టించుకుని తర్వాత పులివెందులకు వచ్చి ఈ దినం అనగా 2/3/2025 తేదీ ముద్దాయిని పోలీసులు అనుమానిస్తున్నారని పోలీసులు పట్టుకొని అరెస్టు చేస్తారని భయపడి వీఆర్వో ద్వారా లొంగిపోయి నిజం ఒప్పుకున్నాడని పులివెందుల రూరల్ సీఐ ఎన్.వి రమణ తెలిపారు.



# స్ఫూర్తిదాయక ఉపాధ్యాయుడు మల్లారెడ్డి

### ఆచార్య జి.విశ్వనాథ కుమార్

**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు బత్తెన మల్లారెడ్డి జీవితం గురించి ఆంధ్రప్రదేశ్ అధికారం భాషా సంఘం పూర్వ సభ్యులు డా. తవ్వా వెంకటయ్య రచించిన అక్షర సాగరం పుస్తక ఆవిష్కరణ సభ ఖాజీపేటలోని టీటీడీ కల్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా.వైయస్సార్ ఆర్కిటెక్సర్, ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి విశ్వనాథ కుమార్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం ఉపాధ్యాయుడిగా పని చేసి పదవి విరమణ అనంతరం కూడా పాఠశాల స్థాపించి వేలాది మంది విద్యార్థులకు విద్యాబోధన చేసిన స్ఫూర్తిదాయకమైన ఉపాధ్యాయుడు మల్లారెడ్డి అని కొనియాడారు.అలాగే ఆయన చదువుకుని, ఉపాధ్యాయుడిగా పని చేసిన పాఠశాలకు ఓ గ్రంథాలయాన్ని, కళాక్షేత్రాన్ని నిర్మించడం గొప్ప విషయం అన్నారు. ఈ పుస్తకాన్ని ఆవిష్కరించిన యోగి వేమన విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య కె కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది వారి భవితకు బంగారు బాటలు వేసిన ఆదర్శ ఉపాధ్యాయుడు మల్లారెడ్డి పైన యోగి వేమన విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి ఆంధ్రప్రదేశ్ అధికార భాష సంఘం పూర్వ సభ్యులు డా. తవ్వా వెంకటయ్య పుస్తకాన్ని వెలువడించడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన యోగి వేమన విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ తాను మల్లారెడ్డి శిష్యుడనని తనతో పాటు ఎంతోమంది జీవితాలు స్థిరపడడానికి కావలసిన బంగారు బాటను వేసిన మల్లారెడ్డి గారు ఈ తరం గుర్తుంచుకోదగిన ఉపాధ్యాయుడని, ఆయనను ఆదర్శంగా తీసుకొని నేడు ఎంతోమంది ఆయన మార్గంలో నడుస్తున్నారని చెప్పారు. పుస్తక పరిచయం చేసిన సాహిత్య విమర్శకుడు డాక్టర్ జీవి సాయి ప్రసాద్ మాట్లాడుతూ పుస్తకం ప్రారంభం నుంచి చివరి వరకు అనేక విశేషాలలో మల్లారెడ్డి జీవితాన్ని ప్రతిబింబించిదన్నారు. విద్యార్థులను ఆయన ఎంతగా ప్రభావితం చేశాడో చెప్పడానికి అనేక ఉదాహరణలు రచయిత చెప్పారన్నారు అలాగే ఈ తరం మల్లారెడ్డి గారు నుంచి నేర్చుకోవాల్సిన అనేక స్ఫూర్తిదాయకమైన ఆదర్శవంతమైన సంఘటనలను పుస్తకంలో ఉన్నాయన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన భారత భారతి పుత్తా పుల్లారెడ్డి ప్రసంగిస్తూ తన వియ్యంకుడు ,ఖాజీపేటలో విద్యా కుసుమాలు వెల్లివిరియడానికి కారకుడైన మల్లారెడ్డి జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు. ప్రముఖ డాక్టర్ పుత్తా బాలి రెడ్డి ప్రసంగిస్తూ మల్లారెడ్డి ఖాజీపేట మండలంలో ఎంతోమంది విద్యార్థుల జీవితాలు తీర్చిదిద్దిన మహోన్నత ఉపాధ్యాయుడు అన్నారు. పుస్తక రచయిత తవ్వా వెంకటయ్య స్పందిస్తూ తాను ఇదివరకు రాజకీయ నాయకుల జీవితం పుస్తకాలుగా రాశానని కానీ అందుకు భిన్నమైన జీవితం మల్లారెడ్డి గారిదన్నారు. ఆయన జీవితాన్ని భవిష్యత్ తరాలకు అందించాలన్న తపనే తన కలాన్ని ముందుకు నడిపించిందన్నారు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన మల్లారెడ్డి పెద్ద కుమారుడు బత్తెన ఈశ్వర్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమ విజయవంతానికి కృషి చేసిన తన తండ్రి మల్లారెడ్డి శిష్యులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు పాత్రికేయులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



**విద్యా సేవకు పురస్కారాలు**

మల్లారెడ్డి గారి పుస్తకావిష్కరణ సందర్భంగా ఖాజీపేట మండల పరిధిలో పని చేస్తున్న ప్రభుత్వ ప్రైవేటు ప్రిన్సిపల్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కరెస్పాండెంట్లు, శ్రీ వై వెంకటేశ్వర్లు ,పి శివశంకర్, సుజాతమ్మ, ఎన్ సంజీవరెడ్డి, సాయిరాం రెడ్డి డా. తవ్వా సుధాకర్ రెడ్డి, ఎస్ రాజేశ్వరి, శ్రీనివాసులు, ఎంఎస్ మహబూబ్ బాష, జె సునీత, పి లక్ష్మీదేవి విజయభాస్కర్ రెడ్డిలకు మల్లారెడ్డి విద్యా సేవా పురస్కారాలను అందించారు. పూర్వ విద్యార్థులు డా.మూలె రామమునిరెడ్డి ,గడి పుల్లమ రాజు ,వీరంరెడ్డి నరసింహారెడ్డి డా. పద్మనాభ రెడ్డి, డా.సుధాకర్ రెడ్డి గానుగపెంట హనుమంతరావు తమ గురువు పట్ల తమ అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బంధువులు, శిష్యులు విద్యావేత్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభం

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల, ఓ ఎల్ ఎఫ్ జూనియర్ కళాశాల, దత్త సాయి జూనియర్ కళాశాల మరియు సాయిరాం జూనియర్ కళాశాలలోని ఐదు సెంటర్లలో 1225 మందికి గాను1174 మంది విద్యార్థులు మొదటిరోజు పరీక్షకు హాజరయ్యారు.51 మంది విద్యార్థులు గైర్హాజర్ కావడం జరిగింది.



# ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి

## కమిషనర్ పి జగన్నాథం

**కమలాపురం మేజర్ న్యూస్**




నగర పంచాయతీ పరిధిలో ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నిషేధాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని కషనర్ పగడాల జగన్నాథం తెలి పారు. శనివారం నగర పంచాయతీ పరిధిలోని పలు వ్యాపార దుకాణాలను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలాపురం పట్టణం నందు మార్చి ఒకటి నుండి ప్లాస్టిక్ నిషేదాన్ని ఖచ్చితంగా అమలు చేస్తున్నామనారు. పట్టణ ప్రజలు వ్యాపార స్తులు ఖచ్చితంగా ప్లాస్టిక్ నిషేదాన్ని అమలు చేయాలని ఆయన తెలియ జేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్ఎస్ రోడ్డు నందు పలు దుకాణా లలో తనిఖీ నిర్వహించామన్నారు. వ్యాపారస్తులు పట్టణ ప్రజలు ప్లాస్టిక్ కవర్లు, ప్లేట్లు, కప్పులువాడకుండా వాటి స్థానంలో జ్యూట్ బ్యాగులు, పేపర్ కవర్లు, పేపర్ గ్లాసులు, పేపర్ కప్పులు వాడవలేనని దుకాణదారులతో తెలిపారు ఎవరైనా ప్లాస్టిక్ వస్తువులు విక్రయించినట్లు తెలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# నేటి బాలలే ఈ దేశ అభ్యున్నతికి మార్గదర్శకులు..!

**బద్వేల్ మేజర్ న్యూస్..**






పట్టణంలోని పరంధామ్య కాంప్లేక్స్ శ్రీ సాయి లిటిల్ కిడ్స్ స్కూల్ లోజాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగాకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన బాలలే ఈ దేశ అభ్యు న్నతికి మార్గదర్శకుల అని మాజీ కూడా చైర్మన్ సింగ సాని గురు మోహన్ అన్నారు. మున్సిపాలిటీ పరిధి లోని పరంధామ్య కాంప్లేక్స్ శ్రీ సాయి లిటిల్ కిడ్స్ స్కూల్ ఆద్వర్యంలో కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ శిరీష ఆధ్వర్యంలోజాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పిల్లలకు చిన్న వయసు లో క్రీడలతో పాటు సైన్స్ పట్ల మక్కువ కలగాలంటే వారిచేతనే సైన్స్ ఫెయిర్ కార్యక్రమాల్లో విరివిరిగా వారితో ప్రయోగాలు చేపట్టాలని అన్నారు. అందులో భాగంగాభాగంగా వివిధ రకాల చిన్నారులు చిట్టి చేతులతో ప్రాజెక్టులు వారి చేత చేయించినప్పుడే వారికి చిన్న వయసులోనే సైన్స్ పట్ల మక్కువ సమాజం పట్ల అవగాహన ఏర్పడుతుందని మన దేశ గొప్ప సైంటిస్ట్ అయినటువంటి సివి రామన్ గారు రామన్ స్ఫూర్తిగా తీసుకొని అవగాహన కల్పించాలన్నారు. నాడు దేశం కోసం చేసిన సేవలు గుర్తింపుగా ఈరోజునే జాతీయ సైన్స్ దినోత్సవంగా భారత దేశంలో జరుపుకోవడం జరుపుకోవాలని విశేషంగా లిక్కించబడ్డరోజని ప్రపంచంలోనే భారతదేశంలో మొట్టమొదటి మరి ఆసియాలో కూడా మొదటివ్యక్తి నోబుల్ ప్రైజ్ పొందిన వారని అలాగా వారిని ఆదర్శంగా తీసుకొని నిత్యం ప్రయోగం చేస్తూ ఉంటే కొత్త కొత్త విషయాలను పైన మనకు అవగాహన కలుగుతుందని తద్వారా సమాజానికి అది ఎంతో ఉపయోగపడతాయని వారన్నారు అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు మాజీ కూడా చైర్మన్ సింగసాని గురు మోహన్ విద్యార్థులకు మెడల్స్‌తో ప్రశంసా పత్రము బహుమతులు ప్రదానం చెశారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ శిరీష, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బ్రైట్ మైండ్ స్కూల్లో సైన్స్ దినోత్సవ ప్రదర్శన వేడుకలు



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్

జాతీయ సైన్స్ దినోత్సవం లో సందర్భంగా బ్రైట్ మైండ్ పాఠశాల నందు విద్యార్థిని, విద్యార్థులతో వివిధ అంశాల పైన సైన్స్ ద్వారా తయారు చేసుకుని ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలు ఉపాధ్యాయ బృందం సహకారములతో ప్రస్తుతం పరిస్థితులకు అనుగుణంగా సైన్స్‌తో ఉపయోగపడే అనేక ప్రదర్శనలను విద్యార్థులు ప్రదర్శించడం జరిగింది. సైన్స్ ద్వారా ప్రపంచం ఎంత అడ్వాన్సుగా ముందుకు వెళ్తున్నప్పటికీ ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో మూఢ నమ్మకాలను అరికట్టలేక పోవడం విచారకరం. దీనిపై ఒక గేయాన్ని విద్యార్థులు పాడి వినిపించారు. సైన్స్ ప్రదర్శనలలో ముఖ్యమైనవి టెలిస్కోప్, వాతావరణానికి సంబంధించిన అంశాలు, వాతావరణ సమతుల్యతను వివరించే అగ్నిపర్వతం, వాటర్‌టెస్టర్, అయోధ్య రామమందిరం, పార్లమెంటు వివిధ కథకాలు దర్పణాలకు సంబంధించినవి వాన నీటి సంరక్షణ జీవశాస్త్ర సంబంధించి వివిధ రకాల పటాలను ముగ్గుల రూపంలో ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రదర్శనలను పాఠశాల్లోని విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చాలా ఆసక్తి కరంగా తిలకించడం జరిగింది. కార్యక్రమానికి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ముని మనవడు శ్రీ దత్తాత్రేయ స్వామి, శ్రీ ఈశ్వరీ దేవి మఠం మఠాధిపతి తమ్ముడు శ్రీ సంపత్‌కుమార్ స్వామి తిలకించారు.ఉన్నారు. చైర్మన్ కరెస్పాండెంట్ ఉపాధ్యాయులు నరేష్, ఆదినారా యణ, చిన్ని ఉన్నారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలి

## స్టేట్ బ్యాంక్ మేనేజర్ నరేంద్ర

పోరుమామిళ్ల మేజర్ న్యూస్



ప్రస్తుతం రోజురోజుకీ సైబర్ నేరగాళ్ళు పెరిగిపోతున్నారని, అపరిచిత ఫోన్ల సంభాషణలు, పోలీసులు, కోర్టులు, సిబిఐ అంటూ అమాయకపు ప్రజలను నిలువునా ముంచుతున్నారని అలాంటి వారి పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని శని వారం పోరుమామిళ్ల మండలం రంగ సముద్రం స్టేట్ బ్యాంక్ మేనేజర్ నాగిశెట్టి నరేంద్ర పేర్కొన్నారు. కడప జిల్లా పోరుమామిళ్ల స్టేట్ బ్యాంక్‌లో మేనేజర్ నరేంద్ర ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. తెలుగుదేశంపార్టీ నాయకులు చిన్న వెంకటసుబ్బయ్య సమక్షంలో కళాజాత కార్యక్రమా న్ని నిర్వహించారు. ప్రొద్దుటూరుకు చెందిన బాబు కల్చరల్ ఈవెంట్స్ వారు వైఎం బాబు, వై. ఆంజనేయులు ఈ కళాజాతలో మ్యాజిక్ షో, వీధి నాటిక ప్రదర్శించారు. అద్భుత ప్రదర్శన ఇచ్చిన బాబు కల్చరల్ ఈవెంట్స్ వారిని మేనేజర్ నరేంద్ర ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల,రంగసముద్రం గ్రామస్తులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో చేనేతలకు అన్యాయం!!!



జమ్మలమడుగు మేజర్ న్యూస్:కూటమి ప్రభుత్వంలో చేనేతకు పూర్తిగా న్యాయం జరుగుతుందని ఆశించిన చేనేతలకు అన్యాయమే జరిగిందని ఆవేదన చెందుతున్నారు. బడ్జెట్లో చేనేత కార్మికులను ఆదుకోవడానికి కనీసం 300 కోట్లు అయినా కేటాయిస్తారని ఆశించిన, ఈ రంగాన్ని పూర్తిగా ప్రభుత్వం విస్మరించిందని చేనేతలు విమర్శిస్తున్నారు. వ్యవసాయం తర్వాత చేనేత పై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా లక్షల్లో ఉన్నాయి. ముఖ్యంగా మోరగుడి, మైలవరం, దొమ్మర నంద్యాల, వేపరాల, జమ్మలమడుగు తదితర ప్రాంతాలలో చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్నారు. చేనేత సహకార సంఘాలలోని కార్మికులకు సంవత్సరం పొడవున ఉపాధి కల్పిస్తామని చెబుతున్న మాటలు నోటి మూటలేనని చేనేత కార్మికులు అంటున్నారు. చేనేతలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం బడ్జెట్లో ఈ విషయమే ప్రస్తావించనే లేదు. చేనేత సహకార సంఘాలకు ఇవ్వవలసిన బకాయిలను నిల్వలను కొలుగోలు చేసి ఆదుకుంటామన్న మాటే లేదన్నారు. ఎన్నికల ప్రచారంలో జీఎస్టీని చేనేతలకు ఎత్తివేయడం లేదా ప్రభుత్వం భరిస్తుందని హామీ ప్రస్తావనే లేకపోయిందని అంటున్నారు. పెరుగుతున్న రంగులు,రసాయనాలను సబ్సిడీపై సరఫరా చేసి ఆదుకోవాలని అంటున్నారు. చేనేత కార్మికులు నేసిన వలకు నేరుగా మార్కెట్ సౌకర్యం కల్పిస్తామని ఇదిగో.... అదిగో... అంటూ..... ఊరించడం తోనే సరిపెట్టారని అంటున్నారు. చేనేత కార్మికులు సంఘటితమైన కూటమికి మద్దతు పలికిన అన్యాయమే జరిగిందన్నారు. ఇప్పటికైనా చేనేతను బతికించడానికి ప్రభుత్వం పూర్తిగా ఆలోచన చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

# ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ రంజాన్ మాస ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదరులకు ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహనీయుడైన మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఎంతో నియమనిష్ఠలతో ముస్లిం సోదరులు కఠిన ఉపవాసవ్రతం ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులవుతారని మరియు క్రమశిక్షణ, దాతృత్వం,ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశం అని ఆయన అన్నారు. ముస్లింలు అతిపవిత్రంగా భావించే రంజాన్ మాసంలో వారు అనేక దైవకార్యాలు చేస్తారని, ప్రతిరోజూ ఐదు సార్లు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారని,ఈ నెలలోనే అల్లా దైవదూత ద్వారా ఖురాన్‌ను ఆకాశం నుంచి పంపించారని ముస్లింల నమ్మకం అని ఆయన పేర్కొన్నారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని,ద్వేషాన్ని రూపుమాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అని ఎమ్మెల్సీ పేర్కొన్నారు.



# ఆడపిల్లల ఆహారం,ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలి

వేముల మేజర్ న్యూస్ : నేటి బాలికే -రేపటి అమ్మ కాబట్టి ప్రతి ఆడపిల్లను శ్రద్ధగా చదివించాలని,అలాగే ఆహారం మరియు ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ హసీనా శనివారం పేర్కొన్నారు.వేముల మండల పరిధిలోని స్థానిక రాచుకుంటపల్లిలో అంగన్వాడి కేంద్రం నందు శనివారం ఉదయం "మహిళా దినోత్సవ వారోత్సవాల" ను ఆమె ప్రారంభిం చారు. అందులో భాగంగా ఆమె మాట్లాడుతూ ,ఈ మహిళా వారోత్సవాలు మార్చి 1వ తేదీ నుండి ఈనెల 8వ తేదీ వరకు ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు కూడా లింగ వివక్ష చూపించకూడదని, మహిళలు అన్ని రంగాలలో సాధికారత సాధించాలని తెలిపారు.అనంతరం అంగన్వాడి కేంద్రం నందు బేటి బచావో - బేటి పడావో గురించి ఆడపిల్లలు ఉన్న తల్లులను ఆదర్శంగా తీసుకొని వారితో మొక్కలు నాటించడం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకురాలు మరియు గ్రామంలోని తల్లులు పాల్గొన్నారు.



# నేటి నుంచి రంజాన్ ఉపవాసాలు

కమలాపురం మేజర్ న్యూస్

పట్టణంలో దర్గా-ఏ-గఫారియా, జహీరియా ప్రాంగణంలో శనివారం సాయంత్రం దర్గా పీఠాధిపతి ఫైజుల్ గఫార్ షా ఖాత్రితో కలసి ముస్లిం సోదరులు రంజాన్ మాసంను ఘనంగా స్వాగతించారు. మగ్రిబ్ నమాజ్ తర్వాత ఆకాశంలో రంజాన్ నెల వంకను చూశారు. అనంతరం బాణా సంచా పేల్చుతూ రంజాన్ మాసంకు ఘన స్వాగతం పలికారు. దర్గా పీఠాధిపతి ఫైజుల్ గఫార్ షా ఖాద్రి, ఆయన సోదరులు దస్తగిరి స్వామి. మౌలానా స్వామి తదితరులు తమ భక్తులతో కలసి రంజాన్ నెల వంకను చూసి ప్రత్యేక దువా చేశారు. ఆదివారం నుంచి ఉపవాస దీక్షలు పాటించాలని ఆయన ముస్లిం సోదరులకు పిలుపునిచ్చారు. అలాగే పట్టణంలోని అన్ని మస్జిద్లతో పాటు వివిధ గ్రామాల్లో వెలసిన మస్జిద్లలో కూడా బాణా సంచా పేల్చి రంజాన్ మాసంకు ఆహ్వానం పలికారు.

# నూతన ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి

## ఎస్.ఐ. సి.శ్యాంసుందర్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:**



ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వాహన చోదకులు వాహనం నడిపే సమయంలో మోటార్ వాహనాలు చట్టాన్ని అనుసరించి కచ్చితంగా నిబంధనలు పాటించాలి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు మార్చి 1 నుంచి కొత్త మోటార్ వాహనాల చట్టం అమలులోకి వచ్చిన నేపథ్యంతో భారీ జరిమాన చెల్లించాల్సి వస్తుంది ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి ద్విచక్ర వాహనం నడుపుతున్న సందర్భంలో నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి లేని పక్షంలో రూ.1,000 నుండి రూ,2,000 వరకు జరిమానా చెల్లించాల్సి వస్తుందని మైలవరం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు. వీటితో పాటు భీమ, పొల్యూషన్, మైనర్ డ్రైవింగ్, ప్రమాదకర పార్కింగ్, రేసింగ్ నో డ్రైవింగ్ లైసెన్స్ ఇలా అన్నిటికీ భారీ జరిమానా విధించేందుకు రవాణా శాఖ సిద్ధమైందన్నారు. త్రిబుల్ రైడింగ్ చేస్తే రూ.1,000 లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే రూ,5,000, ప్రమాద కరమైన డ్రైవింగ్‌కు మొదటి నేరానికి రూ. 1,500, రెండో నేరానికి రూ,10,000 జరిమాన విధించనున్నారు.వాహన చట్టాన్ని తరచు ఉల్లంఘిస్తే డ్రైవింగ్ లైసెన్స్ కూడా రద్దు చేసే అవకాశం ఉంది ఈ కొత్త చట్టంలో రూపొందించింది అన్నారు. కాబట్టి వాహన చోదకులు గమనించి సరైన పత్రాలతో రోడ్డుపైకి రావాలని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు.



# మాదిగ అమరవీరులకు అశ్రునివాళి

జమ్మలమడుగు మేజర్ న్యూస్: పద్మశ్రీ మహా జననేత మంద కృష్ణ మాదిగ గారి ఆదేశానుసారం జమ్మలమడుగు పట్టణం ఏడవ వార్డు పరిధిలోని యస్సి కాలనీ మాదిగపేటలో యస్సి,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు మేకల ఆంజనేయులు ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల చిత్రపటానికి పుష్పాలంకరణ, కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి ఘటించారు .అనంతరం మేకల ఆంజనేయులు మాట్లాడుతూ యస్సి వర్గీకరణ కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను యావత్ మాదిగ జాతి స్మరించుకోవాలని ప్రతి మాదిగ బిడ్డ యస్సి వర్గీకరణ కోసం పోరాడాలని వెంటనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యస్సి వర్గీకరణ అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యం ఆర్ పి యస్ నాయకులు కారపాకుల రాజ శేఖర్, మేకల ఓబన్న, హరి, భాస్కర్ సుధాకర్,చెవిటీ పార్వతి,భాస్కర్ లలిత, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు



వేంపల్లె మేజర్ న్యూస్:రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం చేతల ప్రభుత్వమని మాటాల ప్రభుత్వం కాదని టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ పేర్కొన్నారు. వేంపల్లెలోని పుల్లయ్య తోట వీధిలో అక్బర్ అనే ఫించన్ దారుడు కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈనేపథ్యంలో కుటుంబాన్ని ఆదుకొనేందుకు అతని భార్య షేక్. బీబీకి నెల లోపే వింతంతు ఫించన్ ను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈనేపథ్యంలో శనివారం షేక్. బీబీ అనే మహిళకు టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ ఫించన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు మాటలతో కాకుండా చేతలతో చూపిస్తున్నాడని అందుకు నిదర్శనం భర్త చనిపోయిన వెంటనే భార్యకు ఫించన్ ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం ఫించన్ మంజూరు చేసిందని చెప్పారు. వెంటనే ఫించన్ మంజూరు చేయడం వలన బీబీ అనే మహిళకు ఫించన్ ఇవ్వడం జరిగిందని చెప్పారు. చెప్పింది చేయడం సిఎం చంద్రబాబుకే సాధ్యం అన్నారు. మూడు నెలల వరకు ఫించన్ తీసుకొనే అవకాశం ఫించన్ దారులకు ఉందని చెప్పారు. ఆనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్న ఫించన్ దారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గతంలో ఫించన్ తీసుకోకపోతే వచ్చేలో ఫించన్ రద్దు అయ్యేందని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో అలా జరగదని చెప్పారు. ఫించన్ రద్దు కాకుండా ప్రభుత్వం మూడు నెలల వరకు వెసులుబాటు ఇచ్చినట్లు చెప్పారు. సిఎం చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం రూ 3వేల నుండి 4 వేలకు ఫించన్ పెంచి వృద్ధులకు ఇస్తు న్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నేతలు శివయ్య, శివ, చిన్నబి, నాగేంద్ర పాల్గొన్నారు.

# దేవాలయాలలోని హుండీలను చోరి చేసిన ముద్దాయి అరెస్ట్

## వేముల మండల ఎస్.ఐ పి.ప్రవీణ్ కుమార్



**వేముల మేజర్ న్యూస్ :** పలు గ్రామాలలోని దేవాలయాలలో గుడి తలుపులు మరియు హుండీ లాకర్లను బద్దలు కొట్టి చోరీకి పాల్పడిన ముద్దాయి ఎల్లుగారి కరుణాకర్ రెడ్డి (32)ని శనివారం ఉదయం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు వేముల మండల ఎస్.ఐ పి.ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలోతెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 14వ తేదీన వేముల మండల పరిధిలోని స్థానిక వేల్పుల గ్రామం నందు గల శ్రీ అభయ ఆంజనేయస్వామి మరియు శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయాల తలుపులు తాళాలు పగలగొట్టి అనంతరం లోపల ఉన్న హుండీలను బద్దలు కొట్టి అందులోని సొమ్మును దొంగలించారని స్థానిక దేవాలయ పూజారి బొమ్మంచు కుమార్ శర్మ వేముల మండల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇచ్చారన్నారు. అనంతరం కేసు నమోదు చేసి విచారణలో భాగంగా కడప జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో పులివెందుల డిఎస్పి మరియు ఆర్.కే వ్యాలీ సి.ఏ ఉలసయ్యల ఆధ్వర్యంలో వేముల మండల ఎస్.ఐ పోలీసులు బృందాలుగా ఏర్పడి ముద్దయి ఆచూకీ కొరకు విచారిస్తుండగా..సత్యసాయి జిల్లా, తలుపుల మండలం, మావిళ్ళపల్లె (మాయలోల్ల పల్లి) గ్రామ నివాసితుడైన ఎల్లుగారి బైపు రెడ్డి కుమారుడైన ముద్దాయి ఎల్లుగారి కరుణాకర్‌రెడ్డి వేల్పుల గ్రామం నందు గల శ్రీ అభయ ఆంజనేయ స్వామి మరియు శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయాల ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం నందు పాల్గొని కార్యక్రమం ముగిసిన అనంతరం అందరూ వెళ్ళిన తర్వాత ఎవరూ లేని సమయం చూసుకొని దేవాలయం యందు ఉన్న హుండీలను పగలగొట్టి డబ్బులను దొంగలించాడని తెలిపారు. అయితే ఈ ముద్దాయి ఇవే కాకుండా తొండూరు గ్రామం నందు గల శ్రీ లక్ష్మీనరసింహా స్వామి దేవాలయం నందు పులివెందుల పరిధిలోని నామాలగుండు నందుగల శివుడి దేవస్థానంలో కూడా ఇదే మాదిరి హుండీని బద్దలు కొట్టి వాటి లోని డబ్బును దొంగలించి తప్పించుకొని తిరుగు తుండగా.. శనివారం ఉదయం ముద్దాయి ఎల్లు గారి కరుణాకర్ రెడ్డిని అరెస్టు చేసి అతని వద్ద నుండి దొంగలించిన డబ్బు లను స్వాధీనపరుచు కొని అనంతరం రిమాండ్ కు తరలించినట్లు మండల ఎస్.ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆయనతో పాటు సిబ్బంది రియాజ్,రఘు ఉన్నారు.



# శ్లోక పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం

## కరస్పాండెంట్ బండి నవనీశ్వర్ రెడ్డి

వేంపల్లి మేజర్ న్యూస్ : పట్టణంలోని శ్లోక ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకున్నారు. సైన్స్ డేను పురస్కరించుకొని పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ను పాఠశాల సైన్స్ ఉపాధ్యాయ బృందం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఎగ్జిబిట్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీయటానికి, సైన్స్ అభివృద్ధికి ఇలాంటి సైన్స్ ఫెయిర్లు ఎంతో దోహదపడతాయని విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేస్తాయని అన్నారు. సీఐ సురేష్ రెడ్డి మాట్లాడుతూ.. సివి రామన్ భౌతిక శాస్త్రానికి కాంతి పుంజమైన రామన్ ఎఫెక్ట్ను కనుగొనడం మన భారతదేశానికి ఎంతో గర్వ కారణమని తెలిపారు. వేంపల్లి సర్పంచ్ ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ భవిష్యత్తులో సైన్స్‌కు సంబంధించిన కోర్సులను విద్యార్థులు చదివి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగి మన దేశానికి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనాటి సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బండి నవనీశ్వర్ రెడ్డి మరియు ఎంఈఓ జాఫర్ వలి విద్యార్థుల కృషిని మరి అందుకు సహకరించిన గైడ్ టీచర్లను ప్రశంసించారు. సైన్స్ ఉపాధ్యాయులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నిర్ణయించనైనది. విజేతలకు బహుమతులు అందించి అభినందించారు. సైన్స్ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ బండి నవనీశ్వర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంఈఓ వీరారెడ్డి పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# ప్రజ్ఞ వికాస్ పరీక్ష విజయవంతం ఆర్ఎస్‌యు

కడప మేజర్ న్యూస్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జరిగే ప్రజ్ఞ వికాస్ పదవ తరగతి పరీక్ష కడప నగరంలోని స్థానిక మున్సిపల్ హైస్కూల్లో ప్రారంభించడం జరిగింది. ఈ పరీక్ష ప్రారంభగించడానికి ఆర్ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు రవిశంకర్ రెడ్డి.కడప జిల్లా డీఈవో షంషుద్దీన్. 25వ డివిజన్ కార్పొరేటర్ సూర్యనారాయణ. విశ్వ ప్రగతి చిత్పన్స్ అధినేత తుంగ రమణయ్య గాయత్రి విద్యాసంస్థల కోఆర్డినేటర్ పురుషోత్తం రెడ్డి ఈ కార్యక్రమం కు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పరీక్ష విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాదని. పబ్లిక్ పరీక్షలు రాసే సమయంలో ఇలాంటి పరీక్షలు రాయడం వలన విద్యార్థులకు అవగాహన కలిగే అవకాశాలు ఉంటాయని వారన్నారు.ఆర్ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు రవి శంకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పరీక్షలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రథమ,బహుమతి తృతీయ బహుమతి దృతీయ బహుమతుల్తో -టు ప్రైవేట్ కళాశాలలో 50 శాతం ఉచిత విద్య అందజేస్తాం అని అన్నారు. కడప జిల్లా వ్యాప్తంగా 5000 మంది విద్యార్థులు ఈ పరీక్షలు పాల్గొన్నారని పరీక్ష రాసిన ప్రతి విద్యార్థికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ ఎస్ యు కడప నగర అధ్యక్షుడు కొండేటి హరిబాబు. నాయకులు ప్రమోద్. కిరణ్. ఉపాధ్యాయ సంఘం నాయకులు ఇలియాజ్. రవిశంకర్ రెడ్డి. పాఠశాల హెడ్మాస్టర్ శారద పాల్గొన్నారు..

# రాష్ట్ర బడ్జెట్‌లో కడప ఉక్కు కు నిధులు కేటాయించకపోవడం దారుణం: డివైఎఫ్‌ఐ



**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో జిల్లా కు తీవ్ర అన్యాయం జరిగిందని,ముఖ్యంగా యువతకు భరోసా లేదని సుపర్ సిక్స్ లో భాగమైన నిరుద్యోగ భృతి లేదని,ఎన్నికల హామీలలో వాలంటీర్లకు ఇచ్చిన హామీ లేదని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్ తెలిపారు.బడ్జెట్ పైన శనివారం జమ్మలమడుగు లోని స్థానిక ఎన్జీవో కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుద్యోగ యువత,,ముఖ్యంగా కడప జిల్లా ప్రజలు రాష్ట్ర బడ్జెట్ పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు అని తీరా బడ్జెట్ చూస్తే ఆశలపై నీళ్లు చల్లినట్టు అయింది అన్నారు.ముఖ్యంగా కడప ఉక్కు కు నిధులు కేటాయించకపోవడంతో దారుణం అన్నారు.ఒకవైపు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో కడప ఉక్కు కు నిధులు ఇవ్వకుండా మరోవైపు రాష్ట్ర బడ్జెట్ లో ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా కడప ఉక్కు నిర్మాణం జరుగేది ఎన్నడన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కడప ఉక్కుపై కపట నాటకాలు ఆడుతున్నారన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ లో ప్రధాన భాగమైన నిరుద్యోగ భృతి రాష్ట్రంలోని చదువుకున్న నిరుద్యోగులకు ప్రతినెల రూ. 3000లు ఇస్తామని చెప్పి ఎన్నికలలో హామీ ఇచ్చిన ప్రభుత్వం ఎన్ని నెలలైనా గాని ఆ హామీ నెరవేరే కార్యరూపణ దాల్చ లేదన్నారు. కనీసం బడ్జెట్ సమావేశాలో అయినా నిరుద్యోగ భృతికి నిధులు కేటాయిస్తారనుకుంటే వారికి పంగనామాలు పెట్టారన్నారు. అంతేకాకుండా ఎన్నికల హామీలలో రాష్ట్రంలోని వాలంటీర్లను రూ.10 లు జీతం పెంచి వాళ్ల ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి హామీ ఇచ్చి తీరా గడిచిన ఇన్ని నెలలైనా వాలంటీర్లని గాలిలో పెట్టారన్నారు. వీపైన కూడా స్పష్టత ఇవ్వలేదని అన్నారు. అంతేకాకుండా ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని ఒకవైపు ముఖ్యమంత్రి గారు చెబుతూనే మరోవైపు నైపుణ్యాభివృద్ధి వాటికి నిధులు కేటాయించలేదన్నారు. కాళీ పోస్టుల భర్తీ ఊసే లేదన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో యువజన హామీ అయిన కడప ఉక్కు నిధులు కేటాయించాలని ఇక్కడి ప్రాంత నిరుద్యోగ నిర్మూలనకు చెరువులు చేపట్టాలని అంతేకాకుండా నిరుద్యోగ భృతి నిరుద్యోగి 3000 రూపాయలు ప్రభుత్వ హామీని నిలబెట్టుకోవాలని వాలంటీర్లకు ఇచ్చిన హామీని అమలు పరచాలని డివైఎఫ్ఐగా డిమాండ్ చేస్తున్నామన్నారు. సమావేశంలో పట్టణ ఉపాధ్యక్షులు సుబహాన్ కమిటీ సభ్యులు యాసిన్ పాల్గొన్నారు.

# విద్యార్థినీలచే సైకిల్ ర్యాలీ



**పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ :** మహిళాదినోత్సవంలో భాగంగా శనివారం నల్లపురెడ్డి పల్లి హై స్కూల్‌లోని విద్యార్థినీలచే సైకిల్ ర్యాలీ ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరి గింది. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఇంచార్జ్ హెచ్‌ఎం కృష్ణవేణి. ఐ సి డిఎస్ సూపర్వైజర్. మాబున్ని అంగన్వాడీ టీచర్స్, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, మహిళలంతా తమ హక్కుల సాధన కోసం కృషి చేయాలని, బాల్య వివాహాల వలన కలిగే అనర్థాల గురించి సూచనలు సలహాలు అందిస్తూ ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక సిబ్బంది ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మానవత ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉదయం చలివేంద్రం ఏర్పాటు అయింది. పట్టణంలోని శ్రీలక్ష్మి కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో అంబకపల్లి రోడ్డులో గల ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు వద్ద ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మానవత సంస్థ చైర్మన్ డివి. కొండారెడ్డి, ఆగ్రో సంస్థ మేనేజర్ సిద్ధారెడ్డిలు ఈ కూలింగ్ వాటర్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవి ముగిసేంతవరకు ఈ చలివేంద్రం ప్రజల దాహార్తిని తీరుస్తుందని నిర్వాహకులు కృష్ణమూర్తి చెప్పారు. ఈ సందర్భంగా "దీనబంధు"ఆశ్రమానికి కృష్ణమూర్తి ఒక బియ్యం బస్తాను వితరణగా అందించారు. కార్యక్రమంలో ఎస్.సి.ఎస్.ఆర్. యజమాని చంద్రశేఖర్ రెడ్డి, పెన్షనర్ల సంఘ అధ్యక్షులు ఏ. వి. గోపాల్ రెడ్డి, మానవత అధ్యక్ష, కార్యదర్శులు జయరాజ్, గంగిరెడ్డిలతోపాటు డివి కొండారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, సి. వి. రంగారెడ్డి, జి. చంద్రశేఖర్ రెడ్డి, శివరామిరెడ్డి, విశ్వనాథరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, ట్రెజరర్ హరీష్ చంద్రారెడ్డి, శ్రీనివాసరెడ్డి, జయప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల పేరుతో మోసపోయిన అభ్యర్థులకు న్యాయం చేయాలి: డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** ఉద్యోగాలు పేరుతో మోసపోయిన అభ్యర్థులకు న్యాయం చేసి మోసం చేసిన ఎజెంట్ పై చర్యలు తీసుకొని డబ్బులు రికవరీ చేసి అభ్యర్థులకు న్యాయం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల.శివకుమార్ డిమాండ్ చేశారు.శుక్రవారం నాడు అభ్యర్థులతో కలిసి జమ్మలమడుగు లోని స్థానిక ఆర్డీవో కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ 2024 సంవత్సరం జులై నెలలో సిసిడీఓ పోస్టుల పేరుతో సెంట్రల్ గవర్నమెంట్ జాబ్ పేరుతో జూనియర్ కాలేజీలలో,మెడల్ స్కూల్ కాలేజీలలో ఉద్యోగం అని చెప్పి కడప కు చెందిన ఆది రవికుమార్ అనే ఎజెంట్ ఒక్కరి దగ్గరి నుండి నాలుగు లక్షల నుండి ఆరు లక్షల రూపాయల వరకు అభ్యర్థుల వద్ద డబ్బులు వసూలు చేశాడని భాదితులు తెలపడం జరిగిందని అన్నారు.జిల్లా లో సుమారు 21 మంది వరకు రవికుమార్ అనే ఎజెంట్ కు డబ్బులు చెల్లిచారన్నారు.అభ్యర్థులు జూనియర్ కాలేజీలలో చేరిన తర్వాత అధికారులు ఫేక్ ఉద్యోగాలు అని చెప్పడంతో ఉద్యోగం ఫేక్ అని తెలిసి మోసపోయామని గ్రహించి అభ్యర్థులు డబ్బులు వాపసు ఇవ్వమని ఎజెంట్ ను కోరితే డబ్బులు లేవని చెప్పి తిరిగి తనే అభ్యర్థులను బెదిరించడం జరుగుతున్నది అన్నారు.ఉద్యోగం వస్తె కష్టాలు తీరుతాయి,కుటుంబానికి అండగా వుండవచ్చు అని నమ్మి డబ్బులు కట్టిన అభ్యర్థులకు ఇది పిడుగులాంటి వార్తే నని అప్పులు చేసి కట్టిన డబ్బు తిరిగి రాదేమోనని ఆందోళన చెందుతున్నారు అన్నారు.కాలేజి ప్రిన్సిపల్స్ కు,జిల్లా అధికారులకు ఫేక్ మెయిల్ తో అభ్యర్థుల లిస్టు పంపి అధికారులను మోసం చేశాడు అని అభ్యర్థులు తెలపడం జరిగిందని అన్నారు.కేవలం జమ్మలమడుగు,కడప జిల్లా లోనే కాదని ఇతర జిల్లా లో కూడా ఇదే పరిస్థితి అని ఇప్పటికీ జీతాలు పడకున్న అభ్యర్థులు ఉద్యోగాలకు వెళుతున్నారని అన్నారు.ఇది ఒక్క మన జిల్లా లోనే కోటి రూపాయల పైబడిన స్కాం అని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా కూడా అభ్యర్థులు ఇలా మోసపోయిన వాళ్ళు వున్నారని అన్నారు.జిల్లా అధికారులు,ప్రభుత్వం మోసపోయిన అభ్యర్థులకు న్యాయం చేయాలని డబ్బులు మోసం చేసిన రవికుమార్ పై చర్యలు తీసుకొని డబ్బులు రికవరీ చేసి బాధితులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐగా కోరుతున్నాం అన్నారు. సమావేశంలో భాదిత అభ్యర్థులు పాల్గొన్నారు.

# వార్డు సమస్యలు తీర్చడమే నా కర్తవ్యం

**ఉచిత ట్యాంకర్లతో నీళ్లు పంపిణీ చేసిన 26వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోనీ నగరిగుట్ట 26వ వార్డులో కౌన్సిలర్ లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో ఉచిత ట్యాంకర్లతో వార్డులో నీటిని పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో పైప్ లైన్ లీకేజీ సమస్య ఏర్పడినందువలన రెండు మూడు రోజుల నుండి నీళ్లు రాకపోవడంతో వార్డు ప్రజలు ఈ సమస్య తమ దృష్టికి తీసుకురాగా సమస్య తెలుసుకొని తక్షణమే స్పందించి తమ సొంత నిధులతో రెండు ట్యాంకర్లతో 26వ వార్డులో ప్రతి ఇంటికి నీళ్లు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని, అంతేకాకుండా పైప్ లైన్ లీకేజ్ సమస్య తీరేంతవరకు వార్డు ప్రజలకు నీటి ఎద్దడి తలెత్తకుండా చూస్తానని వార్డు ప్రజలకు తెలియజేస్తూ వార్డులో ఏ సమస్య తలెత్తినా నా ఇంటి తలుపు ఎప్పుడైనా తట్టవచ్చునని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం వార్డు ప్రజలు స్పందించి మాట్లాడుతూ కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న వార్డులోని నీటి సమస్య వారి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే సానుకూలంగా స్పందించి నీటి సమస్య తీర్చినందుకు వార్డు ప్రజలు వారి సేవలకు అభినందనలు తెలియజేస్తూ, ప్రతి వార్డులోనూ ప్రజా ప్రతినిధులు నాయకులు మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డుల ప్రజా సమస్యల కోసం పనిచేస్తే ప్రజలు అభినందిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వార్డుకు సమస్య లేకుండా నీరు అందించడమే లక్ష్యం

**దగ్గర ఉండి పనులు పూర్తి చేయించాం - నీటి సమస్య రాకుండా శాశ్వత పరిష్కారం చేస్తాం**

**మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్**



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** ప్రతి వార్డుకు నీటి సమస్య తల్లత్తకుండా చూడడమే లక్ష్యమని, నీటి సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చేస్తామని, నక్కలపల్లి సమ్మర్ స్టోరేజ్ వద్ద పనులు దగ్గరుండి చేయించామని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ , వైస్ చైర్మన్ హాఫీజ్ లు శనివారంనక్కల పల్లె సమ్మర్ స్టోరేజ్ లో పైప్ లైన్ లీకేజ్ పనులను అధికారులతో కలిసి దగ్గరుండి చేయించడం జరిగిందన్నారు. పులివెందుల్లో ఇప్పటికే నీటి సమస్య తలెత్తిందని ట్యాంకర్ల ద్వారా ప్రజలకు ఇబ్బంది కలగకుండా నీళ్లు అందిస్తున్నామన్నారు. నక్కలపల్లి సమ్మర్ స్టోరేజ్ పైప్ లైన్ శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. పైపులలో పూడిక ఇరకపోవడంతో పైపులు డ్యామేజీ అవుతున్నాయని అలా జరగకుండా శాశ్వత పరిష్కారం చేసి పులివెందులకు రోజు మార్చి రోజు నీళ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈరోజు అక్కడే ఉండి పనులు పూర్తి చేయించడం జరిగిందన్నారు ఆదివారం నుండి వార్డులలో నీళ్లు యధావిధిగా అందించడం జరుగుతుందన్నారు. పైపులైన్ శాశ్వత పరిష్కారానికి ఎంపీ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరింపచేసేందుకు కృషి చేస్తామన్నారు. మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి నీటి సమస్యపై ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతూ పనులను వేగవంతం చేయాలని సూచిస్తున్నారన్నారు. ఇప్పటికే అధికారులు రెండు రోజుల నుంచి అదే పని మీద ఉండి త్వరితగతిన పనులు పూర్తి చేశారన్నారు.

# గంగమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి





కడప సిటీ మేజర్ న్యూస్ చింత కొమ్మదిన్నె గంగమ్మ తల్లిని శనివారం కమలా పురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి మాజీ ఎమ్మెల్సీ పుత్త నర్సింహారెడ్డి దర్శించు కున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం సమావేశంలో వారు మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి గంగమ్మకు ఎంత చరిత్ర ఉందో చింతకొమ్మదిన్నె గంగమ్మ ఆలయానికి అంతే సంఖ్యలో పెద్ద మొత్తంలో భక్తులు వచ్చే కోరికలు తీర్చుకుంటారని వారు తెలిపారు ఆదివారం సోమవారం పెద్ద ఎత్తున జాతర జరుగుతుందని భక్తులు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని సౌకర్యాలు కల్పించా లని వారు కోరారు. మంచినీటి వసతి క్యూ లైన్ లో భక్తులకు అనుమతి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆలయ అధికారులను ఆయన సూచించారు. ఆలయం చుట్టుపక్కల భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిశుభ్రమైన వాతావరణాన్ని ఉంచాలని అధికారులకు తెలియజేశారు జాతరకు అన్ని ఏర్పాట్లు చేయాలని పోలీస్ రెవిన్యూ ఉన్నత అధికారులను పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని వారు తెలిపారు ఎలాంటి లోటుపాట్లు రాకుండా భక్తులకు గంగమ్మ తల్లి దర్శన సౌభాగ్యం అందరికీ కల్పించే విధంగా ఉండాలని తెలిపారు.

## ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో
# గోటితో తయారు చేసిన తలంబ్రాలు



వేంపల్లి మేజర్ న్యూస్ :
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం భద్రాచలంలో జరుగునున్న శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా సీతారాముల కల్యాణోత్సవంలో వినియోగించేందుకు గోటితో ఒలిచిన తలంబ్రాలను వేంపల్లి అమ్మవారి శాలలో ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే తలంబ్రాల కోసం రసాయనాలు వినియోగించుకుండా సేద్యం చేసిన వరి కంకులను కోసి ధాన్యాన్ని సిద్ధం చేసినట్లు వారు తెలిపారు.

# కడప వండర్‌లలో సినీ తారల సందడి

## గ్రామీణ ప్రజలకు అందుబాటులో...వండర్‌లా ఏర్పాటు అభినందనీయం పుత్తా.





వల్లూరు మేజర్ న్యూస్ పెద్ద నగరాలకే పరిమితమైనటువంటి వండర్ లాను గ్రామీణ ప్రజలకు అందుబాటులో తేవడం అభినందనీయమని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, కమలాపురం శాసన సభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిలు అన్నారు, వల్లూరు మండలం గోటూరు సమీపంలోని సత్యా గ్రీన్ సిటీలో ఏర్పాటు చేసిన కడప వండర్ లా ను కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డిలు ఘనంగా ప్రారంభించారు, శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన కడప వండర్ లాలో సినీనటి మెహరీన్, నిధి అగర్వాల్ సందడి చేశారు, అందరికీ ఘనంగా స్వాగతం పలికిన యాంకర్ అమూల్య, ఈ సందర్భంగా పుత్తా మాట్లాడుతూ కమలాపురం నియోజకవర్గంలో వండర్ లా ను ఏర్పాటు చేసిన మహామాద్ అలీని ప్రత్యేకంగా అభినందించారు. పెద్ద నగరాలకే పరిమితమైనటువంటి వండర్ లా ను ఇక్కడ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు కూడా అందుబాటులో ఉండడం ఉపయోగపడుతుందన్నారు, ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమీర్ బాబు, వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు నాగేశ్వర రెడ్డి, అఫ్జల్ ఖాన్, సలావుద్దీన్, రామ సుబ్బారెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# చనిపోయిన మహిళ కుటుంబానికి ఆర్థిక సాయం



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలం కుంభ గిరి గ్రామపంచాయతీ బిసి కాలనీకి చెందిన పెళ్ళూరి బాలగుర్రమ్మ అనారోగ్యం కారణంగా శనివారం చనిపోయింది సమాచారం తెలుసు కున్న మండల టిడిపి యువ నాయ కుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి చరవాణిలో కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్నిచ్చారు అనంతరం దహన సంస్కారాల కోసం పాల కొండు రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు జెసిబి సుబ్బారెడ్డి, పోతిరెడ్డి క్రిష్ణారెడ్డి ద్వారా 5000 రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు స్థానిక టిడిపి నాయకుడు లక్కిరెడ్డి నారాయణరెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు 10000 రూపాయలను అందజేశారు ఈ కార్యక్రమంలో మల్లెం కొండయ్య పెంచలయ్య, పరుశురాముడు, చంటి, రాజా తదితరులు పాల్గొన్నారు

# లైబ్రరీ సెస్స్ బకాయిలు వెంటనే చెల్లించాలి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాదెండ్ల బాబ్జి



**కడప సిటీ మేజర్ న్యూస్**

రాష్ట్ర వ్యాప్తంగా మునిసిపల్ కార్పొ రేషన్లు , మునిసిపాలిటిలు రూ. 266 కోట్ల రూపా యల లైబ్రరీ సెస్స్ బకాయిలు జిల్లా గ్రంథాలయ సంస్థలకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని మంగళగిరి లోని సి. అనురాధ మెంబెర్ సెక్రెటరీ ,అంధ్రప్రదేశ్ ప్రాపర్టీ టాక్స్ బోర్డు డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం వారికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం వినతిపత్రం ఇవ్వడం జరిగినది. మునిసిపల్ కార్పొరేషన్లు మునిసిపాలిటీలు ప్రజల నుండి ఆస్థి పన్నులో లైబ్రరీ సెస్స్ క్రింద రూపాయికి 8పైసలు వసూలు చేస్తున్నారు. వసూలు అయిన మొత్తం ఆయా జిల్లా గ్రంథాలయ సంస్థల నిధులకు ప్రతి నెల 15 తేదిన జమ చేయ వలసి ఉన్న కూడా జమ చేయకపోవ డంతో రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా రూ. 266 కోట్లు బకాయిలు ఉన్నాయని అనురాధ దృష్టికి తీసుకెళ్లారు. మునిసిపల్ కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు సక్రమం గా లైబ్రరీ సెస్స్ చెల్లించకపోవడంతో లైబ్రరీ నిర్వహణతో పాటు పాఠకులకు మెరుగైన సేవలు అందడం లేదని అనురాధ దృష్టికి తీసుకెళ్లగా ఆమె సాను కూలంగా స్పందించారన్నారు. వాస్త వంగా జిల్లా గ్రంథాలయ సంస్థలకు నిఖ రంగా చెల్లించే మొత్తం 6.7 పైసలు మాత్రమే మునిసిపల్ కార్పొరేషనలు, మునిసి పాలిటీలు సర్వీసు టాక్స్ క్రిందా మినహా యింపు చేసుకుంటున్న కుడా మిగలిన మొత్తం జిల్లా గ్రంథాలయ సంస్థలకు చెల్లించక పోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా లైబ్రరీ సెస్స్ రూ 266 కోట్లకు పైబడిన మొత్తం వెంటనే జమ చేసేటట్లు చర్యలు తీసుకోవా లని ప్రభుత్వంకు విజ్ఞప్తి చేస్తున్నాము. కార్యక్రమలో రాష్ట్ర అసోసియేట్ ప్రసిడెంట్ జి. కె. వర్మ, అనం తపురం జిల్లా అధ్యక్షులు కె. జయ రాం, కృష్ణ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి కృపానందం, చిన్న రాజ, చిత్తూరు జిల్లా అధ్యక్షులు టి. రవీంద్ర బాబు, ఆమర నాథ్, మురళి, నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

# కుంభమేళ త్రివేణి సంగం జలాలతో
# నరసింహ స్వామికి ప్రత్యేక అభిషేకం..!





బద్వేల్ మేజర్ యూస్ ..
కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం వల్లేరవారి పల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు ఫాల్గుణ మాసం ఆరంభంతో మొదటి శనివారం సందర్భంగా స్వామి వారికి వేకువ జాము నుంచి కుంభమేళ త్రివేణి సంగం (యమున,గంగా, సరస్వతి) నదుల కలయిక గల నదీ ప్రవాహ జలంతో స్వామి వారికి అభిషేకం,సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది, తదుపరి స్వామికి అమ్మ వారికిపలు రకాల పూల మాలలతో ప్రత్యేక అలం కారములో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగినది,తదుపరి స్వామివారి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నభక్తులకు సంప్రోక్షణ చేసినటువంటి త్రివేణి సంగం జలమును ప్రతి ఒక్కరికి ఆలయ పూజారి పెంచలయ్య స్వామి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. స్వామివారిని భక్తులు భక్తిశ్రద్ధలతో పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. కుంభమేళాల నుంచి ప్రత్యేకజలం స్వీకరించిన భక్తులు మాట్లాడుతూ కుంభమేళ నుంచి వచ్చిన నది జలము ను సంప్రోక్షణ చేసిన తర్వాత స్వీకరిం చడం ఆనందంగా ఉంది అని మేము అంత దూరం వెళ్లలేకపోయినా మాకు స్వామి వారు జలమును అందించడం వలన మాకు ఎంతో పుణ్యఫలము లభిస్తుందని వారు సంతోషం వ్యక్తం చేశారు. స్వామి వారి అభిషేకంలో పాల్గొనడం వల్ల,మనుసుకు ఎంతో మనశ్శాంతిగా ఉన్నది అని భక్తులు తెలియజేశారు, పూజారి కార్యక్రమాలను అనంతరం భక్తులకు స్వామివారి అన్న ప్రసాద కైంకర్యం నిర్వహించారు అన్న ప్రసాద వితరణకుబయనపల్లె గ్రామానికి చెందిన మేకపాటి. హరికృష్ణ రెడ్డి ధర్మపత్ని శిల్ప గార్లు,ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మార్చ్ 3 నుంచి ఓపెన్ పరీక్షలు

**కడప ఎడ్యుకేషన్, మెజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ, అమరావతి వారిచే నిర్వహించబడు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు, తేది 03-03-2025 నుండి 15-03-2025 వరకు సమయం ఉదయం 09.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగును. పరీక్షకు హాజరగు అభ్యాసకులు హాల్ టికెట్స్ ను సంబంధిత %ూ×% సెంటర్స్ నుండి కాని లేక ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ, అమరావతి వారి అధికారిక వెబ్ సైట్ https://www.apopenschool.ap.gov.in నుండి పొందవచ్చును. అభ్యాసకులు నేరుగా వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేసు కొని ప్రింట్ తీసుకొని సంబంధిత ఎ1 సమన్వయకర్త సీల్, సంతకము చేయించుకొని పరీక్షకు హాజరు కాగలరు అని జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ యస్. షంషుద్దీన్ తెలియజేసారు.

## ఏపీ రాష్ట్ర మాల మహానాడు కార్యవర్గ సమావేశం



**కడప, మేజర్‌న్యూస్ :** ఏపీ రాష్ట్ర మాల మహానాడు ( జాకట విజయ్ శేఖర్ వర్గం) కడప పట్టణంలో రాయలసీమ పరిధి కార్యవర్గ సమావేశానికి కడప జిల్లా అధ్యక్షులు చెంచుల డేవిడ్ సత్యరాజు, నంద్యాల జిల్లా అధ్యక్షులు బండి విజయ్ ల ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షులు జాకట విజయ్ శేఖర్ హాజరయ్యారు. అనంతరం కడప జిల్లా అధ్యక్షులు నంద్యాల జిల్లా అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు కి శాలువా కప్పి పూలమాలవేసి సత్కరించారు. అనంతరం ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాయలసీమ అధ్యక్షురాలిగా ఆర్లగడ్డకు చెందిన దానమ్మ ని త్వరలో ఏకగ్రీవంగా ఎన్నుకోబోతున్నామని తెలిపారు. అదేవిధంగా రాయలసీమలో ఉన్నటువంటి జిల్లాలన్నీ మహిళా విభాగం పూర్తిస్థాయిలో రాయలసీమ వ్యాప్తంగా బలోపేతం చేయాలని తెలియజేశారు. అలాగే ఏపీ రాష్ట్ర మాల మహానాడు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడుతుందని తెలియజేశారు. రాష్ట్రంలో ఉన్నటువంటి మాల సంఘ నాయకులు ఉద్యోగస్తులు మహిళా నాయకురాళ్లు మాల సోదర సోదరీమణులు అందరూ కలిసి ఒక తాటిపై వచ్చి ఎస్సీ వర్గీకరణను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కడప జిల్లా యూత్ అధ్యక్షులు జె.దినేష్ జమ్మలమడుగు తాలూకా యూత్ అధ్యక్షులు జె.దీపక్, సుశీలమ్మ, ప్రభాకర్, దేవ పుత్రుడు, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చుట్టూ మృగాళ్లే ఉన్నారు-అమ్మాయిలు జాగ్రత్త : ఎస్సై కృష్ణయ్య



**చక్రాయపేట మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు చక్రాయపేట ఎస్సై కృష్ణయ్య ఉమెన్ సేఫ్టీపై అమ్మాయిలకు అవగాహన కల్పించారు. మీ చుట్టూనే మానవ రూపంలో ఉన్న కీచకులు ఉంటారనీ వారినుంచి రక్షణ పొందేందుకు మిమ్మల్ని మీరు ఎల్లవేళలా రక్షించుకొవాలని ఎస్సై కృష్ణయ్య అన్నారు. అవసరం అయితే తల్లిదండ్రులకు చెప్పాలని ముప్పు ఉందనిపించినప్పుడు పోలీసులకు ఒక్క ఫోన్ కాల్ చేయడం ప్రతి ఒక్క అమ్మాయి అలవాటు చేసుకోవాలని సూచించారు. మంచి మాటలు చెప్పి అదును చూసి జీవితాలను నాశనం చేసేస్తున్న వీరి బారి నుంచి తప్పించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా యువత స్మార్టు ఫోన్లు వినియోగంలో జాగ్రత్తలు అవసరమని ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రాం, యూట్యూబ్ తదితర సామాజిక మాధ్యమాల విషయంలో అప్రమత్తంగా ఉంటే సరిపోతుందన్నారు. సోషల్ మీడియాలో ఫ్రెండ్స్ రిక్వెస్ట్‌లు పెట్టడం, ఎవరో తెలియని వ్యక్తి ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపితే యాక్సెప్ట్ చేయడం వంటివి చేయకుండా ఉంటే మంచిదనీ ఎవరు ఎలాంటి వారో తెలియకుండా చాటింగ్ చేయకూడదనీ ఎందుకంటే ఇక్కడ మోసాలు జరిగేందుకు ఆస్కారం ఉందన్నారు. వీటి పట్ల యువత అప్రమత్తంగా ఉండటం ముఖ్యమన్నారు.రోడ్డు మీద వెళ్లినప్పుడు, కాలేజీల్లో ఆకతాయిలు నిత్యం వేధింపులకు గురిచేస్తే ఆ విషయాన్ని ఇంట్లో వారికి చెప్పాలి. ఏదో అవుతుందని భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదనీ ఇలాంటి విషయాలను తల్లిదండ్రులకు చెప్పాలన్నారు. అలా చేయకుంటే వేధింపులు అధికమై ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఎక్కువగా ఉంటుందనీ విద్యార్థినులకు సూచించారు.

# రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టేలా బడ్జెట్: వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి



**పోరుమామిళ్ల, మెజర్‌న్యూస్ :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం, అలాగే చెప్పిన మాటకు కట్టుబడి ఉండడం అనేది తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఉండదని ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి నిరూపించుకున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ గోవిందరెడ్డి పోరుమామిళ్లలోని తన కార్యాలయంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సం క్షేమ పథకాల అమలులో పూర్తిగా విఫలమైంది. రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ చూస్తే అది తేటతెల్లమైంది.అమ్మ ఒడి పథకాన్ని పేరు మార్చిన ప్రభుత్వం విద్యార్థుల తల్లిదండ్రులను ఏ మార్చేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. ఎన్నికలకు ముందు ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి పథకం ద్వారా ఒక్కొక్కరికి ... నీకు రూ.15 వేలు...నీకు %ు% రూ.15 వేలు అంటూ ఊదరగొట్టింది. అధికారం లోకి వచ్చిన తరువాత ఏడాది పాటు కాలయాపన చేసింది. ఇప్పుడు 2025-26 బడ్జెట్లో నామమాత్రపు నిధులను కేటాయించింది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అమ్మఒడి పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేసింది. 2019 నుంచి క్రమం తప్పకుండా నాలుగు విడతలుగా సుమారు రూ.1358 కోట్లు తల్లుల ఖాతాలో జమచేసింది.కరోనా సమయంలో కూడా విద్యార్థులకు అమ్మఒడి ఇచ్చి తన మాట. నిలుపుకున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మాత్రం మీనమేషాలు లెక్కిస్తూ 9 నెలలు గడిపింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేదని కుంటి సాకులు చెబుతూ ఒక ఏడాది తల్లికి వందనం ఇవ్వకుండా మోసం చేసింది. ప్రస్తుతం తల్లికి వందనం పథకానికి కేటాయించిన నిధులను గమనిస్తే పెద్ద సంఖ్యలో విద్యార్థులకు కోత పెట్టేందుకు తెరవెనుక కుట్రలు చేస్తున్నట్లు అర్థమవుతోంది.పీఎం కిసాన్ సాయంతో కలిపి రైతు భరోసా అమలు చేస్తున్నారని వైయస్సార్సీపీ ప్రభుత్వాన్ని విమర్శించిన చంద్రబాబు, తాము అధికారంలోకి వస్తే, కేంద్రం ఇచ్చేది కాకుండా అదనంగా రూ.20 వేల చొప్పున ఇస్తామని ప్రచారం చేశారు. కానీ, ఇప్పుడు కేంద్రం ఇచ్చే సాయాన్ని కలిపి అన్నదాత సుఖీభవలో రూ.20వేల చొప్పున ఇస్తామని ప్రకటించి, రైతులను మోసం చేస్తున్నారు. ఈ పథకానికి రూ.10,706 కోట్లు అవసరం కాగా, కేవలం రూ.6300 కోట్లు కేటాయించి మిగతాది కేంద్రం ఇచ్చే కోటాలో సర్దుబాటు చేస్తామంటున్నారు. ఇంతకన్నా మోసం ఇంకోటి ఉంటుందా అన్నారు. నిజానికి ఆనాడు రైతు భరోసా కింద ఏడాదికి రూ.12,500 ఇస్తామని ప్రకటించినా, పీఎం కిసాన్ రూపంలో కేంద్రం రూ.6 వేలు సాయం చేస్తున్న నేపథ్యంలో రాష్ట్రం ఇచ్చే సాయాన్ని రూ.13,500లకు పెంచి నాలుగేళ్ల ఇస్తామన్న పథకాన్ని ఐదో ఏడాదికి కూడా పొడిగించి రైతుల పట్ల ఉన్న ప్రేమను జగన్ నిరూపించుకున్నారు. దీపం పథకం విషయంలో కూడా మహిళలకు మొండి చేయి చూపించారు. రాష్ట్రంలో 1.54 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉంటే సంవత్సరానికి 4115 కోట్లు ఖర్చవుతుంది కానీ ఈ బడ్జెట్ లో 2600 కోట్లు మాత్రమే కేటాయించారు. అలాగే పింఛన్ల విషయానికొస్తే గత సంవత్సరం మార్చి నెలలో 66 లక్షల 34 వేల 742 మంది లబ్ధిదారులు ఉండగా ఇందుకోసం 32 వేల కోట్లు కేటాయించాలి కానీ ఈ బడ్జెట్లో కేటాయించింది 27 వేల కోట్లు మాత్రమే. మహిళా అభ్యున్నతికి పాటుపడతామని ఊకదంపుడు -ఉపన్యాసాలు ఇచ్చిన చంద్రబాబు బడ్జెట్ కేటాయింపుల్లో దారుణంగా మోసం చేశారు. 19 నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు రూ.1,500 చొప్పున ఏడాదికి రూ.18,000 ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ బడ్జెట్ లో నిధులు కేటాయించలేదు.మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రస్తావనే లేదు. బడ్జెట్ లో నయాపైసా నిధులు కేటాయించలేదు. దీంతో పథకం అమలయ్యే అవకాశం కనిపించడం లేదు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మండల కన్వీనర్ సి .భాష, వైస్ ఎంపీపీ రాజశేఖర్, జిల్లా ప్రచారం విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం

## ముస్తాబైన మసీదులు




**పులివెందుల, మేజర్‌న్యూస్ :** ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ పండుగ ఉపవాస దీక్షలు ఈనెల 2 తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. నెలరోజులపాటు ఈ దీక్షలను ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో పాటిస్తారు. సమత, మమతల సమ్మిళితాన్ని చాటిచెప్పే పవిత్రమైన పండుగ రంజాన్ నెలలోనే పవిత్ర ఖురాన్ అవతరించడం ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారు. నెల వంక దర్శనంతో రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి. నెల రోజుల ఉపవాసాల అనంతరం రంజాన్ పండుగను జరుపుకోనున్నారు.. ప్రపంచంలోని ముస్లింలు అతి పవిత్రంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ రంజాన్ వేడుక. నెలవంక దర్శనంతో దీక్షలు చేపట్టి తిరిగి నెలవంక దర్శనంతో దీక్షను విరమిస్తారు. నెలరోజుల ఉపవాసాన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారు. పవిత్ర ఖురాన్ అవతరించిన మాసం కావడంతో ఏడాదిలో ఈ నెలకు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. ఈ మాసంలో వచ్చే ఒక రాత్రి వేయి నెలల కంటే శ్రేష్ఠమైనదిగా భావిస్తారు. రంజాన్ మాసం అంటే ఇది బాహ్య సౌందర్యాలకు తావివ్వక, ఆత్మ సౌందర్యానికి పట్టం కట్టే అరుదైన పండుగ. ఒక మహత్తరమైన వేడుక. ఎదనిండా ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లే సంతోషాల పండగ. సంబరాల వేదిక. వ్యక్తిని అతని వ్యక్తిత్వాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దే కఠినతరమైన ఆధ్యాత్మిక మార్గం. నెల రోజులపాటు ఉపవాసం ఉన్న వారిలో సప్త వ్యసనాలను తొలగించి ఇతరుల పట్ల దయ, కరుణ, ప్రేమ, వాత్సల్యాలను పెంపొందిస్తాయని నమ్ముతారు. సాధారణ వ్యక్తి జీవితాన్ని సమాజానికి ఉపయోగపడే సద్గుణాలను నింపి సోదర భావాన్ని కలిగిస్తుంది. ఇదే ఇస్లాం మూల సూత్రాల్లో ప్రధానమైన లక్ష్యం. నెలరోజుల పాటు ఉపవాసం ఉండేవారు కఠోరమైన దీక్షతో దీక్షలను చేపడతారు. చెడు మాట్లాడటం, చెడు వినటం, ఇతరులను దూషించటం, వంటి పనులు చేయకూడదు. ప్రతి రోజూ ఐదుపూటల నమాజ్ చేయటంతో పాటు రాత్రి వేళల్లో తరావీహ్ నమాజ్ తప్పనిసరిగా పాటిస్తారు. ఈ నెలలో చేసే నమాజులకు, పవిత్ర కార్యాలకు ఎంతో పుణ్యఫలం లభిస్తుందని పవిత్ర ఖురాన్ పేర్కొంటోంది. ప్రతి ముస్లిం విధిగా రంజాన్ ఉపవాస దీక్షలు పాటించాలని పేర్కొంటున్నారు. తప్పనిసరి అయితే తప్ప దీక్షను విరమించ కూడదని ఖురాన్ పేర్కొంటోంది. రంజాన్ నెలలో ఉపవాసాలు ఉండేవారికి సమాజ సేవ పట్ల అంకితభావం, నిరుపేదల పట్ల సేవ చేయాలనే సంకల్పం, సన్మార్గంలో నడిచే ఒక అద్భుత అవకాశం ఈ ఉపవాసాల దీక్షల వల్ల కలుగుతుందని చెబుతారు. పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షల ప్రారంభ సందర్భంగా బాపట్లలోని వివిధ మసీదులు విద్యుత్ దీపాలతో అలంకరించి అందంగా ముస్తాబుచేశారు.

# మున్సిపాలిటీలో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు

**.. ఎస్ ఎస్ ట్యాంకు మోటార్ల మరమత్తులు చేయించిన చైర్మన్ వరప్రసాద్, చైర్మన్ హాఫీజ్**



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీకి మంచి నీటిసరఫరా అందించే నక్కలపల్లి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో మోటార్ల మరమ్మత్తులను మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆఫీస్ లు పరిశీలించారు. శనివారం వారు మున్సిపల్ కమిషనర్ రాముడు, డి ఈ లతో కలిసి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను పరిశీలించారు. నీటి సరఫరా చేసే మోటార్లను పరిశీలించి దెబ్బతిన్న వాటిని వెంటనే మరమ్మతులు చేసి సకాలంలో ప్రజలకు మంచి అందించాలని అధికారులకు సూచించారు. వేసవి సన్నిధించడంతో ప్రజలు ఎక్కడ మంచినీటికి ఇబ్బంది పడకూడదని వారు అధికారులు సూచించారు.